www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -344 ఆదివారం 22 మార్చి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నేడు రైతుభరోసా

## రూ.3600 కోట్లను రిలీజ్ చేయనున్న ముఖ్యమంత్రి

**నర్మెట్టలో 32 ఎకరాల్లో రూ.300 కోట్లతో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభించినున్న సీఎం రేవంత్‌రెడ్డి**

**నేటి నుంచి అందుబాటులోకి**

**'ఎల్లంపల్లి'ని నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమే : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**గుజరాత్‌లో పాలకు కురియన్‌లా.. ఇక్కడ ఆయిల్‌పామ్‌కు తుమ్మల : మంత్రి పొన్నం ప్రభాకర్**



**నంగునూరుమార్చి 21ప్రజావినికిడి,**
నేడు (ఆదివారం) సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా రైతులకు రూ.3600 కోట్ల రైతుభరోసా నిధులు విడుదల కానున్నాయని మార్కెటింగ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. తాను వ్యవసాయ శాఖ మంత్రి అయిన తర్వాత మొదటి సంతకం ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం కోసమే చేశానని అన్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలో ఆయన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. ఈ ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ రాష్ట్రంలోనే ముఖ్యమైందని అన్నారు. 32 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లను ఈ ఫ్యాక్టరీకి ఖర్చు చేసినట్టు చెప్పారు. అతి తక్కువ సమయంలో 16 నెలల్లోనే పూర్తి చేసిన దేశంలోనే మొదటి ఫ్యాక్టరీ ఇది అని అన్నారు. మిగతా 2లో...

# ఇరాన్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి

## టెహరాన్, బీరుట్ నగరాలపై ఉధృత దాడులు



**టెహరాన్, టెల్ అవీవ్, మార్చి 21ప్రజావినికిడి,**
ఇరాన్‌లోని నటాంజ్ అణు కేంద్రంపై శనివారం దాడి జరిగింది. అధికార ఇరాన్ వార్త సంస్థ కూడా ఈ దాడిని ధృవీకరించింది. అయితే అణు ధార్మికత ముప్పు లేదని వెల్లడించింది. ఈ దాడులను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. శనివారం తెల్లవారుజామున టెహరాన్‌పై భారీగా వైమానిక దాడులు కొనసాగాయని స్థానిక ప్రజలు తెలిపారు. తక్షణ కాల్పుల విరమణ మాత్రమే కాకుండా, యుద్ధాన్ని శాశ్వతంగా, సంపూర్ణంగా, సమగ్రంగా ముగించడానికి చర్యలు తీసుకోవాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అరగ్చి పేర్కొన్నారు. టెహరాన్, బీరుట్ నగరాలపై శనివారం ఇజ్రాయిల్ భీకరంగా దాడులు కొనసాగించింది. గత మూడు వారాలుగా సాగుతున్న ఈ దాడుల్లో ఇప్పటివరకు మిగతా 2లో...

# ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం...

**హోటళ్లకు ఇవ్వండి: రాష్ట్రాలకు కేంద్రం లేఖ**

**వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లలో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం**

**హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లకు ప్రాధాన్యం ఇవ్వాలన్న కేంద్రం**

**రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి లేఖ**



2లో.

# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

## ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు



**హైదరాబాద్,మార్చి 21ప్రజావినికిడి,**దేశవ్యాప్తంగా రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అల్లాహ్‌ను స్మరించుకుంటూ ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్ధనలు చేసారు. తెలుగు రాష్ట్రాల్లోనూ రంజాన్ శోభ కనిపించింది. పవిత్ర దినాన్ని పురస్కరించుకుని హైదరాబాద్, విజయవాడ, వరంగల్, విశాఖ సహా గ్రామగ్రామాన ప్రత్యేక ప్రార్ధనలు జరుగుతున్నాయి. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. హైదరాబాద్ మీరాలం ఈద్గా వద్ద వేలాదిగా ముస్లింలు ప్రార్ధనల్లో పాల్గొన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వందలాది ముస్లిం సోదరులు సామూహిక ప్రార్ధనలు చేశారు. అలాగే పాతబస్తీ, యనమలకుదురు ప్రాంతాల్లోనూ ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మిగతా 2లో...

# యుద్ధం ముగిస్తాం



**యుద్ధం విరమించే ఆలోచనలో ఉన్నాం**

**ఇరాన్‌పై యుద్ధంలో తుది దశకు చేరుకున్నాం**

**సైనిక చర్యలను తగ్గించే విషయం పరిశీలిస్తున్నాం**

**ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ పోస్ట్**

**ఇరాన్ చమురు అమ్మకాలపై ఆంక్షలు ఎత్తివేత**

**వాషింగ్టన్,మార్చి 21ప్రజావినికిడి,**
యుద్ధంపై ప్రపంచవ్యాప్తంగా వ్యతిరేకత మొదలయ్యింది. ఆయిల్ , గ్యాస్ నిల్వలు తగ్గడం, రవాణ్యా ఆగిపోవడంతో ప్రపంచ దేశాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ క్రమంలో యుద్ధం ఆగాలని అంతా కోరుకుంటున్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతోన్న యుద్ధ జ్వాలలపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో ఇరాన్‌తో యుద్ధం ముగించే విషయంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. మిగతా 2లో...

# 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు

**రేవంత్ బాధ్యతలు చేపట్టిన రోజే 6 గ్యారెంటీల ఫైలుపై సంతకం చేశారన్న కేటీఆర్**

**ఇప్పుడు ఆ ఫైల్ ఎక్కడుందో తెలియదని విమర్శ**

**ఆరు గ్యారెంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు కాలేదని మండిపాటు**



**మార్చి 21ప్రజావినికిడి,**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కేవలం మాటలకే పరిమితం చేయకుండా, వాటికి చట్టబద్ధమైన హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ దూకుడు పెంచింది. ఈ అంశానికి సంబంధించి ఈరోజు తెలంగాణ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారుమిగతా 2లో...

# ఏపీలో త్వరలోనే నంది అవార్డుల పునఃప్రారంభం

**కీలక వివరాలు వెల్లడించిన మంత్రి కందుల దుర్గేశ్**

**కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

**విశాఖను సినిమా హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటన**

**చిరంజీవి వ్యాఖ్యల నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న నిర్ణయం**



# ఫలించని చివరి బుజ్జగింపులు

**కాంగ్రెస్‌కు 'గుడ్‌బై' చెప్పే యోచనలోనే జీవన్ రెడ్డి!**

**ఆయన్ను దారికి తెచ్చేందుకు ఉదయమే వెళ్లిన ఇద్దరు మంత్రులు**

**ఫెయిల్ అయిన మంత్రుల 'బ్రేక్ ఫాస్ట్' రాజకీయం**

**రాజీనామాపై నేడు బహిరంగ లేఖ విడుదల చేసే అవకాశం!**



# తెలుగు రాష్ట్రాల్లో రంజాన్ సందడి

**మొదటిపేజీ తరువాయి**



అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రార్థనల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షబ్లీ, టీడీపీ నేత నాగుల్ మీరా, బీజేపీ నేత సయ్యద్ బాషా, వైసీపీ నేత దేవినేని అవినాశ్ పాల్గొన్నారు. ఇక, హైదరాబాద్ నగరం సైతం రంజాన్ వేడుకలకు సిద్ధమైంది. ఈద్గా, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు సిద్ధమవుతున్నారు ముస్లిం సోదరులు. చరిత్రాత్మక మక్కా మసీదులో రంజాన్ వేడుకలు ఇవాళ(శనివారం) ఉదయం 10గంటలకు ప్రారంభంకానున్నాయి. మక్కా మసీదులో భారీ సంఖ్యలో ముస్లిం సోదరులు ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు చేయనున్నారు. పాతబస్తీలో రద్దీని దృష్టిలో ఉంచుకుని మక్కా మసీదు పరిసరాల్లో వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. మక్కా మసీదులో ప్రత్యేక ఈద్ ప్రార్థనలు, భారీ ఇఫ్తార్ విందుల కోసం పోలీసులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. అలాగే మీరాలం ట్యాంక్ వద్ద ఉన్న ఈద్గాకు పెద్ద సంఖ్యలో ముస్లింలు చేరుకుంటున్నారు. మరికొద్దిసేపట్లో సామూహిక ప్రార్థనలు ప్రారంభం కానున్నాయి. మీరాలం ట్యాంక్ పరిసర ప్రాంతాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లా అండ్ ఆర్డర్, క్విక్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌లతో భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీ నేపథ్యంలో మీరాలం పరిసర ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి. ఈనెల 19న నెలవంక కనిపించకపోవడంతో భారతదేశంలో రంజాన్ పండుగను శనివారం జరుపుకుంటున్నారు.

# ఎల్పీజీ కేటాయింపు పెంచుతున్నాం...

## హోటళ్లకు ఇవ్వండి: రాష్ట్రాలకు కేంద్రం లేఖ

**మార్చి 21ప్రజావినికిడి,**

వాణిజ్య సిలిండర్లపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వాణిజ్య సిలిండర్లను అదనంగా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. వాణిజ్య గ్యాస్ కొరతను అధిగమించడానికి చర్యలు చేపట్టిన కేంద్రం, ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు వాణిజ్య ఎల్పీజీ సిలిండర్లలో అదనంగా 20 శాతం కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. ఈ చర్యతో ఓవరాల్ కేటాయింపులు 50 శాతానికి చేరుకున్నట్టయింది. ఈ మేరకు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పెట్రోలియం శాఖ కార్యదర్శి లేఖ రాశారు.వాణిజ్య సిలిండర్లకు సంబంధించి హోటళ్లు, రెస్టారెంట్లు, దాబాలు, పారిశ్రామిక క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కమ్యూనిటీ కిచెన్‌లు, సబ్సిడీ ఆహార కేంద్రాలకు ప్రాధాన్యం ఇవ్వాలని కేంద్రం సూచించింది. ఆహార కేంద్రాలకు ఎలాంటి లోటు లేకుండా చూడాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. చమురు కంపెనీల వద్ద రిజిస్టర్ అయిన వాణిజ్య సంస్థలతో పాటు పీఎన్‌జీ కనెక్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటికి ఈ అదనపు కేటాయింపులు వర్తిస్తాయని తెలిపింది.

వలస కూలీలకు 5 కిలోల సిలిండర్లు అందజేయాలని, వాటిని సరఫరా చేస్తామని సూచించింది. ఎల్లుండి నుంచి సిలిండర్లు పంపిణీ చేస్తామని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు రాసిన లేఖలో కేంద్రం తెలిపింది. సిలిండర్లు పక్కదారి పట్టకుండా కట్టుదిట్టమైన నిఘా ఉంచాలని ఆదేశించింది.

# పీఎస్‌యూ ఉద్యోగుల రిటైర్మెంట్ వయసు 62కి పెంపు..

## సానుకూలంగా ప్రభుత్వం!

**అమరావతిమార్చి 21ప్రజావినికిడి,**

ఏపీలోని ప్రభుత్వ రంగ సంస్థలు (పీఎస్‌యూ), గురుకుల సొసైటీ పాఠశాలల ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. వీరి పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచే ప్రతిపాదనకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఈ అంశంపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, పురపాలక శాఖ మంత్రి నారాయణలతో కూడిన కమిటీ ఇప్పటికే సమావేశమైంది. పదవీ విరమణ వయసు పెంపునకు ఈ కమిటీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు తెలిసింది. ఈ నిర్ణయం అమలైతే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 8,500 మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది.ప్రభుత్వ రంగ సంస్థలు, కార్పొరేషన్లు, 9, 10 షెడ్యూల్ సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగుల పదవీ విరమణ వయసు పెంపు డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ అంశంపై దృష్టి సారించి, మంత్రులతో సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వయసు పెంపు వల్ల ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం వంటి అంశాలను కూడా కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి, ఒక సమగ్ర నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

# ఏపీలో త్వరలోనే నంది అవార్డుల పునఃప్రారంభం

**అమరావతిమార్చి 21ప్రజావినికిడి,**

ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.విశాఖపట్నంలో సినిమా నిర్మాణానికి అనువైన లొకేషన్లు ఎన్నో ఉన్నాయని, వాటిని ప్రోత్సహించి నిర్మాణ సంస్థలను ఇక్కడికి ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ వివరించారు. కూటమి ప్రభుత్వం కళాకారుల అభివృద్ధికి, సినిమా రంగం బలోపేతానికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంది అవార్డుల ప్రదానోత్సవానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు.ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ... కళాకారులను ప్రోత్సహించడంలో పొరుగు రాష్ట్రమైన ఏపీ కొంత వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా మంత్రి కందుల దుర్గేశ్ నంది అవార్డులపై ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

నంది నాటకోత్సవాలను కూడా తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా ప్రకటనతో తెలుగు సినీ, నాటక రంగాల్లోని కళాకారుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అవార్డుల ఎంపిక ప్రక్రియ, జ్యూరీ కూర్పు, దరఖాస్తుల ఆహ్వానం వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెలువడతాయని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

# 6 గ్యారెంటీలకు చట్టబద్ధత కోరుతూ అసెంబ్లీలో ప్రైవేట్ మెంబర్ బిల్లు: కేటీఆర్

**మొదటిపేజీ తరువాయి**

వచ్చే శుక్రవారం అసెంబ్లీలో తాము 'ప్రైవేట్ మెంబర్ బిల్లు' ప్రవేశపెట్టబోతున్నామని, దీనికి అనుమతి ఇవ్వాలని స్పీకర్‌ను కోరుతున్నామని వెల్లడించారు.సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన రోజే 6 గ్యారెంటీల ఫైలుపై సంతకం చేశారని, గవర్నర్ ప్రసంగంలో కూడా ఇదే చెప్పించారని... కానీ ఇప్పుడు ఆ ఫైలు ఎక్కడుందో తెలియడం లేదని కేటీఆర్ ఆరోపించారు. ఈ బిల్లు చట్టంగా మారితే... మహిళలకు రావాల్సిన రూ.2,500, రైతులకు రూ.15,000 రైతు భరోసా, విద్యార్థులకు విద్యా భరోసా వంటివి ప్రజల హక్కుగా మారుతాయని, ప్రభుత్వం ఎగ్గొట్టే అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

గతంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో కూడా బీజేపీ ప్రవేశపెట్టిన ప్రైవేట్ బిల్లును ఆమోదించి చట్టం చేసిన దాఖలాలు ఉన్నాయని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులైనా ఆరు గ్యారెంటీల్లో కనీసం 'అర' గ్యారెంటీ కూడా సరిగ్గా అమలు కాలేదని, 4 కోట్ల మంది ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని ఎద్దేవా చేశారు.

# నేడు రైతుభరోసా

**మొదటిపేజీ తరువాయి**

గతంలో రాష్ట్రంలో ఎక్కడ ఆయిల్‌పామ్ సాగు చేసినా అశ్వారావుపేటకి తీసుకెళ్లాల్సి వచ్చేదని తెలిపారు.

అందుకే సిద్దిపేట జిల్లాలో తక్కువ సమయంలో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం చేపట్టామన్నారు. మల్లన్నసాగర్ రాకముందే ఇక్కడ మొక్కలు నాటినట్టు తెలిపారు. కాళేశ్వరానికి జీవనాడి ఎల్లంపల్లి అని.. ఎక్కడి నుంచి ఎక్కడికి నీళ్లు తరలించాలన్నా ఇదే కీలకమని చెప్పారు. అలాంటి ఎల్లంపల్లిని నిర్మించింది కాంగ్రెస్ పార్టీనే అని గుర్తు చేశారు. ఎల్లంపల్లి నుంచి మంచి నీళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తే.. స్విచ్‌ను వేరే ప్రభుత్వం వాళ్లు నొక్కారన్నారు. కేంద్రం రాష్ట్రాలకు వాటాగా, హక్కుగా రావాల్సిందే ఇస్తోందని, అందులో వారు అదనంగా ఇచ్చేది ఏముంటుందని ప్రశ్నించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచే ఆయిల్‌పామ్ సాగును తాను ప్రమోట్ చేశానని చెప్పారు.

గత ప్రభుత్వంలో ఎన్నికలు వచ్చినప్పుడల్లా నాలుగు టర్మ్‌లలో డబ్బులు వేయడం వల్ల రైతుపై రుణభారం పడిందన్నారు. తాము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షల లోపు ఉన్న రైతులకు రుణమాఫీ చేశామన్నారు. పార్లమెంట్, ఉపఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పే.. రెండేండ్లలో రేవంత్‌రెడ్డి ఏం చేశారో చెప్పడానికి నిదర్శనమని అన్నారు. తొమ్మిది రోజుల్లో రూ.9వేల కోట్లను రైతుల ఖాతాలో జమ చేసిన ఏకైక ప్రభుత్వం తమదని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన రూ.8.50 లక్షల కోట్ల అప్పుకు రూ.7 వేల కోట్లు వడ్డీనే కట్టాల్సి వస్తోందన్నారు. గత ప్రభుతంలో ఎన్నో హామీలు విస్మరించారని, దళితులకు మూడెకరాలు, దళితబంధు ఇవ్వలేదని అన్నారు.

కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన 48గంటల్లోనే మహాలక్ష్మీ ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిందన్నారు. రైతాంగ మహోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా నేడు జరిగే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం కార్యక్రమానికి రైతులు భారీ సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఆయిల్ ఫెడ్ చైర్మెన్ జంగా రాఘవరెడ్డి, సీడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ అన్వేష్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు తూంకుంట ఆంక్షారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గం ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ ఆయిల్‌పామ్‌కి తుమ్మల బ్రాండ్ అంబాసిడర్ : మంత్రి పొన్నం

తెలంగాణలో ఆయిల్‌పామ్ అభివృద్ధికి తాను స్వయంగా ఓ రైతుగా పూర్తి కార్యదీక్షత చేపట్టానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇందుకోసం అనేక సార్లు ఫ్యాక్టరీని పరిశీలించానని చెప్పారు. గుజరాత్‌లో పాలకు కురియన్ మాదిరిగా.. రాష్ట్రంలో ఆయిల్‌పామ్‌కి తుమ్మల నాగేశ్వరరావు అని అన్నారు. ఉత్తర తెలంగాణలో ఈ ఫ్యాక్టరీ.. ఆయిల్‌పామ్ సాగు చేసిన వారికి ప్రధాన కేంద్రంగా ఉండబోతుందని తెలిపారు. నేడు ముఖ్యమంత్రి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రారంభించడంతోపాటు రిఫైనరీకి శంకుస్థాపన చేస్తారన్నారు. ఆయిల్‌పామ్‌కి తుమ్మల నాగేశ్వరరావు బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.

# ఇరాన్ అణు కేంద్రంపై ఇజ్రాయిల్ దాడి

**మొదటిపేజీ తరువాయి**

2వేలమందికి పైగా మరణించారు. కేవలం లెబనాన్‌లోనే వెయ్యిమందికి పైగా మృతి చెందారు. పది లక్షల మందికి పైగా నిర్వాసితులయ్యారు. బీరుట్‌లోని హిజ్బుల్లా స్థావరాలే లక్ష్యంగా తాము దాడులు జరుపుతున్నామని ఇజ్రాయిల్ ప్రకటించింది. వచ్చే వారం ఈ దాడులు మరింత గణనీయంగా, ఉధృతంగా మారతాయని ఇజ్రాయిల్ రక్షణ మంత్రి కట్జ్ హెచ్చరించారు. మరోవైపు పశ్చిమాసియాకు వేలాదిమంది నావికా బలగాలను అమెరికా పంపుతోంది.

### ఇరాన్ చమురుపై ఆంక్షలు ఎత్తివేస్తున్నాం

యుద్ధం వల్ల స్తంభించిన ఇరాన్ చమురు అమ్మకాలను అనుమతించేందుకు వీలుగా 30రోజుల పాటు ఆంక్షలు రద్దు చేస్తున్నట్లు వైట్‌హౌస్ ప్రకటించింది. హార్మూజ్ జలసంధిలో నిలిచిపోయిన చమురు ట్యాంకర్లలోని చమురును విక్రయించుకోవడానికి వీలుగా ఇరాన్‌పై గల నిషేధాన్ని ఎత్తివేస్తున్నామని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. రెండు వారాల్లో ఇలా తాత్కాలికంగా అమెరికా ఆంక్షలు ఎత్తివేయడం ఇది మూడవసారి. గతంలో రష్యా చమురుపై కూడా ఆంక్షలను సడలించింది.

కాగా ఈ ప్రకటనపై ఇరాన్ వెంటనే స్పందించింది. అమెరికా ప్రకటనని ఖండించింది. ప్రస్తుతం సముద్ర రవాణాలో తమ చమురు నిల్వలేవీ స్తంభించలేదని పేర్కొంది. అంతర్జాతీయ మార్కెట్‌కు సంబంధించి అందుబాటులో వున్న మిగులు చమురు నిల్వలేవీ ఇరాన్ వద్ద లేవని మహారాష్ట్రలోని ఇరాన్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఎక్స్ పోస్టులో తెలిపింది.

### ముందు యుద్ధం ఆగాలి

హార్మూజ్ జలసంధి ధ్వారా నౌకల రవాణా నిలిచిపోవడంతో ముడి చమురు సరఫరా ఆగిపోయి పలు దేశాల్లో ఇబ్బందులు తలెత్తాయి. చమురు ధరలు 50శాతం మేరా పెరిగాయి. ఈ నేపథ్యంలో హార్మూజ్ ద్వారా నౌకల రాకపోకలు సురక్షితంగా జరిగేలాచూడాలని, తమ దేశ నౌకలను అనుమతించాలని 22 దేశాలు ఇరాన్‌ను అభ్యర్థించాయి. అలాగే ఇరాన్ చమురు క్షేత్రాలను, నౌకలను టార్గెట్ చేయడాన్ని ఖండించాయి. యుద్ధ చర్యలు ప్రపంచ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతుందని యుఎఇ విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. దీనిపై 22 దేశాల నేతలు సంతకాలు చేశారు. అయితే పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభించడానికి ముందు తమని మాట మాత్రంగానైనా సంప్రదించలేదని ఈ దేశాలు ఇప్పటికే పేర్కొన్నాయి. తాజాగా పరిస్థితులు ఇబ్బందికరంగా మారిన నేపథ్యంలో ఈ దేశాలు ముందుకొచ్చాయి. అయితే వీటన్నింటికంటే ముందుగా యుద్ధం తక్షణమే నిలిచిపోవాలని జర్మనీ, ఫ్రాన్స్ స్పష్టం చేస్తున్నాయి. ముందుగా అది జరిగితేనే తర్వాత ఏ చర్యలైనా చేపట్టడానికి వీలు వుంటుందని పేర్కొంటున్నాయి. ఈ వారాంతంలో ట్రంప్‌తో మాట్లాడనున్నట్లు జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్‌రిక్ మెర్జ్ చెప్పారు. కాగా హార్మూజ్ గుండా జపాన్‌కు సంబంధించిన నౌకలు వెళ్ళడానికి ఇరాన్ అనుమతించడానికి సిద్ధంగా వుందని క్యోడో వార్తా సంస్థ శనివారం తెలిపింది.

### ఇరాన్‌లో లక్ష్యాలు దాదాపుగా సాధించాం : ట్రంప్

ఇరాన్‌పై సాగించిన యుద్ధంలో తమ లక్ష్యాలను దాదాపుగా సాధించామని ట్రంప్ చెప్పుకున్నారు. ఇరాన్ సైనిక పాటవాన్ని నిర్మూలించడం, అణ్వాయుధాన్ని అభివృద్ధిపరచకుండా అడ్డుకోవడం తమ కీలక లక్ష్యాలని వాటిని నెరవేర్చామని చెప్పారు. అందువల్ల ఇరాన్‌లో యుద్ధాన్ని ముగించే విషయమై ఆలోచిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ విషయంలో ట్రంప్ పలురకాలుగా ప్రకటనలు చేస్తున్నారు. ఒకపక్క పశ్చిమాసియాకు 2500మంది అదనపు నావికులను పంపిస్తున్నారు.మరోవైపు యుద్ధం కోసం అదనంగా నిధులు కావాలని కాంగ్రెస్‌ను కోరుతున్నారు. వీటన్నింటికీ మించి ఇరాన్‌పై ఇక యుద్ధాన్ని ముగిస్తామంటున్నారు. పైగా హార్మూజ్ జలసంధిని పరక్షించుకోవాల్సిన బాధ్యత నాటో దేశాలదేనని, అమెరికాకు దానితో సంబంధం లేదని వ్యాఖ్యానించారు.

హిందూ మహా సముద్రంలోని అమెరికా, బ్రిటన్ సంయుక్త సైనిక స్థావరం డిగో గార్సియాను ఇరాన్ లక్ష్యంగా చేసుకోవడాన్ని బ్రిటన్ ఖండించింది.

# ఫలించని చివరి బుజ్జగింపులు

**కరీంనగర్ / జగిత్యాలమార్చి 21ప్రజావినికిడి,**

దశాబ్దాల కాలంపాటు కాంగ్రెస్‌లో కీలక పాత్ర పోషించిన సీనియర్ నేత మాజీ మంత్రి టి.జీవన్‌రెడ్డిని దారికి తెచ్చుకునేందుకు అధికార పార్టీ చేసిన చివరి ప్రయత్నాలు కూడా విఫలమైనట్టు తెలుస్తోంది. పార్టీలో వలస నేతలకు ఇస్తున్న ప్రాధాన్యత, సీనియర్లకు ఇవ్వడం లేదని, విస్మరిస్తున్న తీరుపై తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న ఆయన.. కాంగ్రెస్ పార్టీని వీడేందుకే సిద్ధమైనట్టు విశ్వసనీయ సమాచారం. జీవన్‌రెడ్డిని బుజ్జగించి రాజీనామా ఆలోచనను విరమించుకునేలా చేసేందుకు మంత్రులు, సీనియర్ నేతలు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మేడపల్లి సత్యం చేసిన 'బ్రేక్ ఫాస్ట్' రాజకీయం బెడిసికొట్టింది.

### గంటన్నర పాటు సుదీర్ఘ చర్చలు

కాంగ్రెస్ అధిష్టానం సూచనల మేరకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కరీంనగర్ డీసీసీ



అధ్యక్షులు, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం ఉదయం జగిత్యాలలోని జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఏఐసీసీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ పిలుపును కూడా ఆయన గతంలో తిరస్కరించిన నేపథ్యంలో, ఈ భేటీకి రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. ఉదయం అల్పాహారం చేస్తూ సుమారు గంటన్నరపాటు మంత్రులు ఆయనతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు.

కాంగ్రెస్‌కు రాజీనామా చేయాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని మంత్రులు ఎంత బతిమాలినా.. జీవన్‌రెడ్డి మెత్తబడలేదని, వారి ప్రతిపాదనలకు ఆయన ససేమిరా అన్నారని తెలుస్తోంది. ఈ సమావేశంలో అధిష్టానం తీరుపై జీవన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ఆవేదన వెళ్లగక్కినట్టు సమాచారం. 'నేటి కాంగ్రెస్ పార్టీ రాజీవ్‌గాంధీ ఆశయాలకు అనుగుణంగా నడవడం లేదు. ఏండ్ల తరబడి పార్టీని నమ్ముకుని ఉన్న సొంత నేతలకు అన్యాయం చేస్తూ, ఇతర పార్టీల నుంచి వలస వచ్చిన వారికి పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసం?' అని మంత్రుల ముందే ప్రశ్నించినట్టు తెలిసింది. పార్టీలో తనకు తగిన గుర్తింపు లేదని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీని వీడాలని ఇప్పటికే ఒక స్పష్టమైన నిర్ణయానికి వచ్చిన జీవన్ రెడ్డి.. ఆదివారం ఒక బహిరంగ లేఖ ద్వారా కాంగ్రెస్ పార్టీకి తాను ఎందుకు రాజీనామా చేయాల్సి వస్తోందో ప్రజలకు, అభిమానులకు వివరించనున్నట్టు సమాచారం.

# యుద్ధం ముగిస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ఇరాన్‌పై సైనిక చర్యను క్రమంగా తగ్గించే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అయితే, కాల్పుల విరమణకు మాత్రం తాను సిద్ధంగా లేనని పేర్కొనడం గమనార్హం. ఇరాన్‌పై సాధించిన సైనిక విజయాలను వివరిస్తూ ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ ఒక పోస్టు పెట్టారు. ఇరాన్‌పై మా లక్ష్యాలను చేరుకోవడానికి చాలా దగ్గరగా ఉన్నామన్నారు. మా సైనిక చర్యను ముగించే విషయంపై ఆలోచిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆ దేశ క్షిపణి సామర్థ్యాలను, వైమానిక, నావికా వ్యవస్థలను పూర్తిగా ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఆ దేశం మరోసారి అణ్వాయుధాలను తయారుచేయకుండా అమెరికా చూసుకుంటుందన్నారు. ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే.. తాము తగినవిధంగా స్పందిస్తామని హెచ్చరించారు. ఇక, అమెరికా దాని మిత్ర దేశాలకు భద్రత కల్పించిందని ట్రంప్ అన్నారు. 'ఇజ్రాయెల్, సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ సహా పశ్చిమాసియాలోని మిత్ర దేశాలకు అత్యున్నత స్థాయిలో రక్షణ కల్పిస్తున్నాం' అని రాసుకొచ్చారు.

ఈ సందర్భంగా హర్మూజ్ జలసంధి గురించి కూడా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. దీనిపై ఆధారపడిన దేశాలు నౌకల సురక్షిత ప్రయాణానికి బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. అమెరికా రక్షణ కల్పించదని స్పష్టం చేశారు. ఒకవేళ తమ సాయం కోరితే.. సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇరాన్ ముప్పు తొలగిపోయిన తర్వాత ఆ అవసరం ఉండదన్నారు. ఇకపోతే యుద్ధం నేపథ్యంలో ఇంధన సరఫరాపై ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో ట్రంప్ యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురుపై ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించింది. ఆ దేశ చమురు అమ్మకాలకు 30 రోజుల మినహాయింపు జారీ చేసింది. అమెరికా ట్రెజరీ కార్యదర్శి స్కాట్ బెసెంట్ ఈ విషయాన్ని ప్రకటించారు. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు సరఫరాను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ తాత్కాలిక చర్యతో 14 కోట్ల బ్యారెళ్ల ఇరాన్ చమురు ప్రపంచ మార్కెట్లలోకి వస్తుందన్నారు. ఇప్పటికే సముద్రంలో నిలిచిపోయిన ఇరాన్ చమురు విక్రయించ డానికి మాత్రమే ఈ అనుమతులు వర్తిస్తాయని స్పష్టంచేశారు. అమెరికా మినహాయింపులపై ఇరాన్ స్పందించింది. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లకు సరఫరా చేసేందుకు తమ వద్ద అదనపు ముడి చమురు లేదని టెహ్రాన్ తెలిపింది. ఈ మేరకు ఇరాన్ ఇంధన మంత్రిత్వశాఖ ప్రతినిధి ఎక్స్‌లో పోస్టు పెట్టారు. చమురు సరఫరాపై ఆందోళనలు తగ్గించేందుకే యూఎస్ ఇలాంటి ప్రకటన చేసిందన్నారు.

# ఇరాన్ అధ్యక్షుడికి ప్రధాని మోదీ ఫోన్



**న్యూఢిల్లీ,మార్చి 21ప్రజావినికిడి,**

ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌కు ఈద్, నౌరూజ్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ కాలం పశ్చిమ ఆసియాకు శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును తీసుకువస్తుందని ఆశాభావం మోడీ వ్యక్తం చేశారు. ఇరాన్ నాయకుడితో జరిపిన ఫోన్ సంభాషణలో మోడీ ఇరాన్‌లో కీలక మౌలిక సదుపాయాలపై జరిగిన దాడులను ఖండించారు. ఈ దాడులు ప్రాంతీయ స్థిరత్వానికి ముప్పు కలిగిస్తాయని, ప్రపంచ సరఫరా గొలుసులకు అంతరాయం కలిగిస్తాయని నొక్కి చెప్పారు. నౌకాయాన స్వేచ్ఛను పరిరక్షించడం, షిప్పింగ్ మార్గాలు తెరిచి సురక్షితంగా ఉండేలా చూడాలని దాని ప్రాముఖ్యతను మోడీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ మేరకు మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 22 మార్చి 2026

# అమీన్పూర్ లో అక్రమ నిర్మాణాల దందా..

## అనుమతులు ఒకలా.. -నిర్మాణాలు మరోలా..

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు..**

**ఫిర్యాదులపై చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు..**

**కేవలం నోటీసులకే పరిమితమైన అధికారులు..**

**రాజకీయ నాయకుల పేరుతో జోరుగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు..**









**ప్రజావినికిడి, (హైదరాబాద్):** అమీన్పూర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం రోజు రోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అధికార యంత్రాంగం కళ్లముందే నిబంధనలను ధిక్కరించి నిర్మాణాలు సాగుతుండగా చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాజకీయ నాయకుల ఆశీస్సులు, మామూళ్ల సంస్కృతి, బాధ్యతారాహిత్యం అన్నీ కలిసి ఈ అక్రమాల సామ్రాజ్యాన్ని మరింత బలపరుస్తున్నాయనే అభిప్రాయం స్థానికుల్లో వ్యక్తమవుతోంది. అమీన్పూర్, బీరంగూడ, శివాలయం కమాన్ పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రహదారులపై ఆక్రమణలు, పార్కింగ్ స్థలాలను కూడా నిర్మాణాలుగా మార్చడం, నివాస ప్రాంతాల్లో రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ కాంప్లెక్సులు నిర్మించడం వంటి ఘటనలు విస్తృతంగా కనిపిస్తున్నాయి. దీనివల్ల ట్రాఫిక్ సమస్యలు, కాలుష్యం, నీటి పారుదల లోపాలు వంటి అనేక సమస్యలు తీవ్రతరం అవుతున్నాయి.

### టౌన్ ప్లానింగ్ అధికారులది ఎప్పుడు ఒకే మాట..

జిహెచ్ఎంసి పరిధిలోనిటౌన్ ప్లానింగ్ అధికారుల స్పందన మాత్రం ఒకే విధంగా ఉంటోందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "నోటీసులు ఇచ్చాం, త్వరలో చర్యలు తీసుకుంటాం" అనే మాటలకే పరిమితం అవుతుందని అంటున్నారు. కానీ ఆ చర్యలు ఎప్పుడు.? ఎవరిపై.? ఎలా.? అనే ప్రశ్నలకు సమాధానం లేకుండానే కాలం గడుస్తోందని విమర్శిస్తున్నారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, అక్రమ నిర్మాణాలు కొనసాగడానికి ప్రధాన కారణం మామూల్ల వ్యవస్థ. నిర్మాణ దారులు అధికారులకు భారీగా లంచాలు చెల్లించడం వల్లే వారు కళ్లుమూసుకుని చూస్తున్నారని అంటున్నారు. కొందరు రాజకీయ నాయకులు కూడా ఈ వ్యవహారంలో పరోక్షంగా భాగస్వాములయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి కనుసైగలతోనే నిర్మాణాలు అడ్డంకులు లేకుండా సాగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వ ఆదాయానికి కూడా భారీ నష్టం వాటిల్లుతోందని నిపుణులు చెబుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలు జరిగితే, డెవలప్‌మెంట్ ఛార్జీలు, పన్నులు ప్రభుత్వ ఖజానాకు చేరవు. దీని వల్ల ప్రజా అభివృద్ధి పనులకు నిధులు తగ్గే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

బీరంగూడలోని బ్యాంకు కాలనీ, శివాలయం కమాన్ ప్రాంతంలో హౌస్ నెంబర్ 6-1111/జి-1 వద్ద జరుగుతున్న భారీ నిర్మాణం ఈ వ్యవహారానికి నిదర్శనంగా నిలుస్తోందని స్థానికుల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ప్లాట్ నెంబర్ 381 సాయి రాజేశ్వరి అమీన్పూర్ రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా రెండు భారీ అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్ నిర్మాణాలు జరుగుతున్నాయని రహదారి మీదకే విస్తరించిన ఈ నిర్మాణం స్థానికుల రాకపోకలకు ఆటంకం కలిగిస్తోందని స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.

### నిబంధనలు ఉల్లంఘిస్తే నష్టమే..

మున్సిపల్ శాఖలోపట్టణాభివృద్ధి నిబంధనలు ప్రజల భద్రత, సౌకర్యం కోసం రూపొందించబడినవే. కానీ వాటిని ఉల్లంఘించడం వల్ల ప్రమాదాలు పెరిగే అవకాశముంది. అగ్ని ప్రమాదాలు, భవనాల కూలిపోవడం వంటి ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని ఇంజనీర్లు చెబుతున్నారు. అయినప్పటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆశ్చర్యకరమని ప్రజలు పేర్కొంటున్నారు. అమీన్పూర్ సర్కిల్ పరిధిలో ఈ సమస్య కొత్తది కాదు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చినప్పటికీ, అవి కొంతకాలం తర్వాత మళ్లీ మామూలు స్థితికి చేరుకున్నాయి.

### ఎప్పుడు తాత్కాలిక చర్యలేనా.?

అమీన్పూర్ సర్కిల్ పరిధిలో తాత్కాలికంగా కొంత కఠిన చర్యలు తీసుకున్నట్టు చూపించి, తర్వాత మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతుందని విమర్శలు చాలా ఉన్నాయి. మున్సిపల్ అధికారుల తీరుపై స్థానిక ప్రజలు ఇప్పుడు ఆగ్రహంతో ఉన్నారు. "ఇంకా ఎంతకాలం ఇలా చూస్తూ ఉండాలి.? నిబంధనలు పాటించే వారికే నష్టం, ఉల్లంఘించే వారికి లాభమా.?" అని ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. సివిల్ సొసైటీ సంస్థలు కూడా ఈ అంశంపై స్పందించాయి. పారదర్శకత కోసం ఆన్‌లైన్‌లో అనుమతుల వివరాలు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఫిర్యాదులకు త్వరితగతిన స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచిస్తున్నాయి. అంతేకాకుండా అక్రమ నిర్మాణాలను గుర్తించేందుకు డ్రోన్ సర్వేలు నిర్వహించాలని కూడా ప్రతిపాదిస్తున్నారు.

ఇకపోతే, కొన్ని సందర్భాల్లో కోర్టుల జోక్యం వల్లే చర్యలు వేగవంతం అవుతున్నాయని న్యాయ నిపుణులు చెబుతున్నారు. ప్రజలు కూడా అవసరమైతే న్యాయపరమైన మార్గాలను ఆశ్రయించాలని సూచిస్తున్నారు. పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పి ఐ ఎల్) ద్వారా సమస్యను కోర్టు దృష్టికి తీసుకెళ్లవచ్చని అంటున్నారు.

ఈ నేపథ్యంలో, అమీన్పూర్ సర్కిల్‌లోని అక్రమ నిర్మాణాల వ్యవహారం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఒక పరీక్షగా మారింది. నిబంధనలు ఉల్లంఘించి చాలావరకు చెరువులకు సంబంధించిన ఎఫ్ టి ఎల్ లలో లేదా బఫర్ జోన్ లలో భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై టౌన్ ప్లానింగ్ అధికారులు లక్షలలో లంచాలు తీసుకొని కోట్లకు పడగలెత్తారు అన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హైడ్రా అధికారులు కూడా ఇక్కడ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని స్థానికులు గతంలో విమర్శించారు. మరి ఇప్పుడు రేవంత్ సర్కార్ ఈ అక్రమ నిర్మాణాల వ్యవహారంపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి నేడు సిఎం రేవంత్ ప్రారంభం

**సిద్దిపేటమార్చి 21ప్రజావినికిడి,:** సిద్దిపేట జిల్లాలోని నర్మెట్ట వద్ద నిర్మించిన ఆధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ప్రారంభం తెలంగాణ వ్యవసాయ రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవబోతోంది. సుమారు రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు కొత్త ఊపును ఇవ్వనుంది. మార్చి 22న ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభం కానుంది. అదే రోజు రాష్ట్ర రైతులకు రైతు భరోసా నిధుల విడుదల కూడా జరగనుంది. ఈ రెండు కార్యక్రమాలు ఒకే వేదికపై జరగడం తెలంగాణ రైతాంగానికి శుభసూచకంగా భావించాలి. ఈ సందర్భంగా నర్మెటలో భారీ ఏర్పాట్లు చేశారు. సిఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల, పొన్నం తదితరులు పాల్గొంటారు. పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయం కల్పించే పంటగా ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలో నర్మెట్టలో అత్యాధునిక ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మించారు. సుమారు 62 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఫ్యాక్టరీ ఆధునిక సాంకేతికతతో రూపొందించారు. ప్రారంభంలో గంటకు 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో పనిచేసే ఈ మిల్లు భవిష్యత్తులో 120 మెట్రిక్ టన్నుల వరకు విస్తరించేలా రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు వేగంగా పూర్తికావడంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఆయన తరచుగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనుల పురోగతిని సమీక్షించారు. అదే విధంగా జంగా రాఘవరెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫెడ్ అధికారులు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని రికార్డు సమయంలో పూర్తి చేశారు. ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా మార్చి 20 నుంచి 22 వరకు మూడు రోజులపాటు రైతు మేళా నిర్వహిస్తున్నారు. ఇందులో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ పథకాలు, ఆయిల్ పామ్ సాగులోని మెలకువలపై




రైతులకు ప్రత్యక్ష అవగాహన కల్పిస్తున్నారు. రైతులకు తక్షణ ఆర్థిక సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. మొదటి విడతగా నర్మెట్టలో జరిగే కార్యక్రమంలో 70 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.3,590 కోట్లు నేరుగా జమ చేయనున్నారు. అనంతరం మరో 20 రోజుల తర్వాత రూ.2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు కూడా నిధులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తంగా రాష్ట్రంలో 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి సుమారు రూ.9,000 కోట్లు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. రైతులు వ్యవసాయరంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి .. ఆదాయం బాటలో నడవాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రైతు మహోత్సవ మేళా కార్యక్రమాన్ని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో నిర్వహిస్తోంది. ఈ మేళాలో వ్యవసాయం, ఉద్యానం, పట్టుపరిశ్రమ, మత్స్యశాఖ, మార్క్‌ఫెడ్, విత్తనాభివృద్ధి సంస్థ, చేనేత జౌళి శాఖలతోపాటు విజయడైరీ, సాగు యంత్రాలతో 150 స్టాళను ఏర్పాటు చేశారు. సిద్దిపేట, రాజన్న సిరిసిల్ల, జనగామ, కరీంనగర్, హనుమకొండ, యాదాద్రి భువనగిరి, సంగారెడ్డి, మెదక్, వరంగల్, కామారెడ్డి జిల్లాల నుంచి 50 వేల మందికి పైగా పాల్గొంటున్నట్టు జిల్లా వ్యవసాయ అధికారిణి స్వరూపరాణి తెలిపారు.

సోలార్ సాంకేతిక పరిజ్ఞానంతో ఫోన్ యాప్ ద్వారా పొలానికి నీరు అందించే పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. 'ఆటోపామ్' సంస్థ వారు ఫోన్‌ను వాడుతూ పంటకు నీరు అందించే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. బిందు సేద్యంలో పంటకు మందులను సైతం పంపవచ్చు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే పదేళ్ల పాటు వినియోగించుకోవచ్చని సంస్థ నిర్వాహకులు తెలిపారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆవిష్కరించిన సమీకృత వ్యవసాయ ప్రదర్శన ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఎంతో లాభదాయకం. 2-3 ఎకరాలు భూమి ఉన్న రైతులు ఒకే పంట కాకుండా వరి, కందులు, మొక్కజొన్న, కూరగాయలు, ఆకుకూరలు, పశుగ్రాసం, కోళ్ల పెంపకం, పాడి పరిశ్రమ, చేపలు, గొర్రెలు, మేకల పెంపకం చేపట్టవచ్చు. రోజూ ఆదాయం పొందవచ్చని విద్యార్థిని శివాని తెలిపారు. సంప్రదాయ పంటలను సాగు చేసి నష్టాలు చవిచూసిన రైతులకు అధిక దిడుబడులు సాధించే దిశగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవిష్కరించిన నూతన వంగడాలు ఇవి. వరి రకాలు తెలంగాణ సోనా, కె.యన్.ఎమ్ 1638, కంది డబ్ల్యూఆర్జీ 255, పెసర ఎం.జి.జి. 385, వేరుశనగ జేసీజీ 2141, ఆముదం పీసీఎస్ 262, తెలంగాణ జొన్న, పాలెం రాగి వంటి సంకర జాతి విత్తనాలను ప్రదర్శించారు.

# మియాపూర్‌లో దారుణ ఘటన

### తను కోరుకున్న యువతి మరొకరితో పెళ్లి

### కోపంతో యువతిపై కత్తితో దాడి




**హైదరాబాద్,మార్చి 21ప్రజావినికిడి,** మియాపూర్‌లో దారుణం చోటుచేసుకుంది. తనని కాదని వేరే వ్యక్తిని పెళ్లి చేసుకుందన్న కోపంతో ఓ యువకుడు మహిళపై కత్తితో దాడి చేశాడు. తండ్రి, స్నేహితుడితో మహిళ ఇంటికి వెళ్లి మరీ ఈ ఘోరానికి ఒడిగట్టాడు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. కాకినాడకు చెందిన 25 ఏళ్ల నూకరత్నం అనే మహిళ కొన్నేళ్ల క్రితం భర్తను కోల్పోయింది. ప్రస్తుతం తన ఇద్దరు కూతుళ్లతో కలిసి మియాపూర్‌లోని రెడ్డి కాలనీలో నివసిస్తోంది. స్థానికంగా హౌస్ కీపింగ్ పని చేస్తూ జీవిస్తోంది. కొంత కాలం క్రితం ఆమెకు ప్రసాద్ అనే వ్యక్తితో పరిచయం అయింది. ఇద్దరూ ఫిబ్రవరి 20వ తేదీన పెళ్లి చేసుకున్నారు. అయితే, వీరి పెళ్లి ఆలీషా అలియాస్ పాండు అనే యువకుడికి నచ్చలేదు. నూకరత్నం హౌస్ కీపింగ్ చేస్తున్న చోట పాండు వంటవాడిగా పని చేస్తున్నాడు. అతడు నూకరత్నంను ఇష్టపడ్డాడు. పెళ్లి కూడా చేసుకోవాలని అనుకున్నాడు. ఇంతలోనే నూకరత్నం.. ప్రసాద్‌ను పెళ్లి చేసుకుంది. దీంతో పాండు తట్టుకోలేకపోయాడు. ఈ నెల 19వ తేదీన తండ్రి లాలూ, స్నేహితుడు జాన్‌లతో కలిసి నూకరత్నం ఇంటికి వెళ్లాడు. ఆమెను తనతో పాటు రమ్మని అడిగాడు. ఇందుకు నూకరత్నం ఒప్పుకోలేదు.మె తన మాట వినకపోవటంతో పాండు ఆగ్రహానికి గురయ్యాడు. వెంట తెచ్చుకున్న కత్తితో ఆమెపై దాడి చేశాడు. పాండు కత్తి దాడిలో నూకరత్నం తీవ్రంగా గాయపడింది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఆమెను గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రికి చేరుకున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడ్డ పాండుతో పాటు అతడి తండ్రి లాలూను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# హిందూ వాహిని ఆధ్వర్యంలో శ్రీరామ శోభయాత్ర ఆహ్వానం

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందచేత




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మార్చ్ 27న శ్రీరామనవమి రోజున షాద్ నగర్ లో నిర్వహించబోయే శ్రీరామ శోభాయాత్ర కార్యక్రమానికి ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రాని అందజేశారు. హిందూ వాహిని సభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరామనవమి సందర్భంగా ఏర్పాటుచేస్తున్న శ్రీరామ శోభాయాత్రను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ కౌన్సిలర్ నడికుడ రఘునాథ్ యాదవ్,ప్యాట అశోక్,సర్పంచులు అనూష రవీందర్ రెడ్డి,భూపాల్ రెడ్డి,మాజీ సర్పంచులు,యారం శేఖర్రెడ్డి,శేఖర్ పంతులు,నాయకులు దినేష్ నగర్,శివచారి,అన్వారీ రాజు,నడికుడ సంతు యాదవ్, అమరేందర్,హిందూ వాహిని సభ్యులు చెట్ల వెంకటేష్,క్యామ మహేష్,సల్లా మహేష్,చింతకుంట రాఘవేందర్, గుండు అశోక్, కిరణ్ గౌడ్,పసులోటి శ్రావణ్,గుడాల రమేష్,శీలం శ్రీకాంత్,లింగారం సాయి,అశోక్,సిచ్ కుమార్,కర్ణాకోట అంజి,నార్ల శ్రీనివాస్,అల్లాడి శ్రీను, గుండ్ల అశోక్,రాజు చారి,శ్రీకాంత్, భాను హిందు వాహినీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** ముస్లిం సహోదరులకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రంజాన్ పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు చింతలకుంట లోని వారి పాత ముస్లిం మిత్రుల ఆహ్వానం మేరకు వారి ఇంటికి వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రారంభం నుంచి చివరి రోజు వరకు ప్రతి రోజూ ప్రత్యేక దైవ ప్రార్థనలు,ఉపవాస దీక్షలు,భక్తి శ్రద్ధలతో ముస్లింలు పవిత్ర రంజాన్ మాసాన్ని ఆచరిస్తారని ఆయన అన్నారు. పరస్పర శాంతి,సహనం,సౌభ్రాతృత్వం,ప్రేమాభిమానాలు పరిమళిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైసర్,నవీద్,మొబిన్,నజీర్,ఫయాజ్, అనాస్,అద్నాన్,సయ్యద్,సమీర్,షఫీ,సాయివర్మ,మాసాన్,మినాజ్,తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్): మార్చి 21**
,పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి మైనారిటీ సోదరుల ఆహ్వానం మేరకు వారి నివాస ప్రాంతాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసి, అల్పాహార విందులో పాల్గొన్నారు. బండ్లగూడ,దర్గా, ఎల్బీనగర్,కాళీ మందిర్, శంషాబాద్ లో వారి గృహాలకు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ,రంజాన్ మాసం ప్రేమ,శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఉపవాసాల ద్వారా సహనం, సేవాభావం, దాతృత్వం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్, రవి నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మధుయాష్కి గౌడ్





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎఫ్ సీ ఐ కాలనీ లోని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ మైనారిటీ సెల్ మాజీ అధ్యక్షులు మక్సుద్ అలీ, జహంగీర్ నగర్ లోని అయాన్ ఖాన్,ఎల్బీనగర్ కాకతీయ కాలనీలోని సయ్యద్ ఖాజా ఆహ్వానం మేరకు వారి నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ జైపాల్ రెడ్డి,కర్మన్ఘాట్ దేవాలయ కమిటీ డైరెక్టర్ కంచర్ల కవిత కొండోజు శ్రీనివాస్, మహమూద్ ఖాన్,మహమ్మద్ షఫీ మహమ్మద్ ఇంతియాజ్, మహేందర్ రెడ్డి, మహమ్మద్ షరీఫ్,ఇబ్రహీం, పర్వీజ్,ఇర్ఫాన్, వహీద్,రేణు గౌడ్,రవి తదితరులు పాల్గొన్నారు.

# మరో భారీ సైబర్ మోసం

## మోసపోయిన మాజీ డిజిపి మనవరాలు
## నకిలీ వాట్సాప్ మెసేజ్‌తో టోకరా
## ఖాతా నుంచి 1.20 కోట్లు మాయం



**హైదరాబాద్,మార్చి 21ప్రజావినికిడి,**
టెక్నాలజీ వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. పెద్ద పెద్ద కంపెనీల యజమానుల పేర్లతో అకౌంటెంట్లను, ఉద్యోగులను మోసం చేయడం ఇప్పుడు నేరగాళ్లకు పరిపాటిగా మారింది. తాజాగా హైదరాబాద్‌లో ఒక ఉన్నత స్థాయి మహిళా వ్యాపారవేత్త మాజీ డీజీపీ మనుమరాలుని భారీగా మోసగించారు. ఈ ఘటన మరోసారి సైబర్ నేరగాళ్ల చాకచక్యాన్ని బయటపెట్టింది. ఈ ఘటనపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళా వ్యాపారవేత్త, మాజీ డీజీపీ మనవరాలికి సైబర్ నేరగాళ్లు టోకరా వేశారు. దివ్యారెడ్డి 18 కంపెనీలకు డైరెక్టర్‌గా ఉన్నారు. సైబర్ నేరగాళ్లు ఆమెతో పాటు అకౌంటెంట్‌ను మోసం చేశారు. ఈ నెల 13న దివ్యారెడ్డి పేరు, ఫొటోతో ఉన్న వాట్సప్ ఖాతా నుంచి అకౌంటెంట్‌కు మెసేజ్ వచ్చింది. తాను మీటింగ్‌లో ఉన్నానని.. చెప్పిన ఖాతాకు రూ. 1.20 కోట్లు పంపాలని అందులో ఉంది. దీంతో అకౌంటెంట్ ఆ డబ్బును పంపారు. ఈ నెల 17న మరోసారి డబ్బు పంపాలంటూ వాట్సప్ మెసేజ్ వచ్చింది. ఈ క్రమంలో డబ్బులు పంపేందుకు చెక్ అప్రూవల్ కోసం డైరెక్టర్‌ను అకౌంటెంట్ సంప్రదించారు. గతంలో చేసిన రూ. 1.20 కోట్ల లావాదేవి వివరాలను అకౌంటెంట్ చెప్పారు. తాను ఎవరికీ డబ్బు పంపమని చెప్పలేదని దివ్యారెడ్డి స్పష్టతనిచ్చారు. వెంటనే బాధితులు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఈ ఘటనలో సైబర్ నేరగాళ్లు అత్యంత చాకచక్యంగా వ్యవహరించారు. ఈ నెల 13న మహిళా వ్యాపారవేత్త పేరు, ఫొటోతో ఒక ఫేక్ వాట్సాప్ అకౌంట్ సృష్టించారు. ఆ అకౌంట్ నుంచి ఆమె సంస్థలో పనిచేసే అకౌంటెంట్‌కు మెసేజ్ పంపించారు. 'మీటింగ్‌లో ఉన్నానని.. వెంటనే ఈ ఖాతాకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయండి' అంటూ తెలిపారు. ఆ సందేశాన్ని నిజమని నమ్మిన అకౌంటెంట్ ఎలాంటి అనుమానం లేకుండా ఒకే ట్రాన్సాక్షన్‌లో రూ. 1.20 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేశారు.
ఈ మోసం వెంటనే బయటపడలేదు. ఈ నెల 17వ తేదీన అదేవిధంగా మరోసారి మెసేజ్ వచ్చింది. ఈసారి డబ్బులు పంపేముందు అకౌంటెంట్ చెక్ అప్రూవల్ కోసం మహిళా వ్యాపారవేత్తను సంప్రదించారు. అప్పుడే అసలు విషయం బయటపడింది. 'నేను ఎలాంటి డబ్బు పంపమని చెప్పలేదు' అని ఆమె చెప్పడంతో ముందే జరిగిన ట్రాన్సాక్షన్ గురించి తెలుసుకుని ఆ మహిళా షాక్‌కు గురయ్యారు. మోసం తెలిసిన వెంటనే బాధితురాలు 1930 నంబర్ ద్వారా సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు అధికారికంగా కంప్లైంట్ ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ విచారణలో భాగంగా కేరళకు ప్రత్యేక బృందాలు వెళ్లాయి. ఈ ఘటన నేపథ్యంలో పోలీసులు ప్రజలకు కొన్ని కీలక సూచనలు చేశారు. ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల రూ. 1.20 కోట్ల భారీ నష్టం జరిగిందని.. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని సైబర్ క్రైం పోలీసులు సూచించారు. డబ్బు ట్రాన్స్‌ఫర్ చేయమని మెసేజ్ వస్తే తప్పనిసరిగా కాల్ చేసి నిర్ధారించాలని సూచించారు. వాట్సాప్ మెసేజ్‌లను నమ్మకూడదని, ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని అన్నారు. పెద్ద మొత్తాల లావాదేవీలకు డబుల్ వెరిఫికేషన్ తప్పనిసరి అని తెలిపారు. అనుమానం వస్తే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# వార్తల్లో రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా

## దేశ ప్రజల పక్షాన చెడుగుడు ఆడేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా.

**మార్చి 21ప్రజావినికిడి,**
రాఘవ చద్దా ఢిల్లీ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు ఆయన 2022 పంజాబ్ శాసనసభ ఎన్నికల ఇన్చార్జి గా ప్రస్తుతం ఢిల్లీలోని రాజేందర్ నగర్ ఎమ్మెల్యేగా ఉన్నాడు. రాఘవ్ చద్దా ను 2022 వ సంవత్సరంలో అమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈయన ఢిల్లీ యూనివర్సిటీలో తన చదువు పూర్తయిన అనంతరం వృత్తిపరంగా చార్టెడ్ అకౌంటెంట్ గా బిజీగా ఉండేవారు. అయితే ఇటీవల దేశంలో వార్తల్లో ప్రముఖ వ్యక్తిగా ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం ట్రేడింగ్ అవుతున్న గొప్ప నేత.

### పార్లమెంటులో ఆయన ప్రశ్నలకు వణుకుతున్న కేంద్ర ప్రభుత్వం.

పార్లమెంటులో ఆయన ప్రశ్నలకు వణుకుతున్న కేంద్ర ప్రభుత్వం ఆయన ప్రశ్నిస్తున్న ప్రశ్నలు ఒక పార్లమెంటు సభ్యుడు లేదా ఒక శాసన సభ్యుడు ఎన్నికయ్యాక ప్రజా సమస్యలను పట్టించుకోకపోయినా, అవినీతికి పాల్పడిన, ఐదు సంవత్సరముల వరకు వేచి చూడాల్సిన అవసరం లేకుండా మధ్యలోనే వారిని తొలగించే వ్యవస్థ రావాలని రాఘవ్ చద్దా కోరారు. సామాన్య ప్రజల గొంతు గా మాట్లాడితే సస్పెండ్ చేయడం ఆయనకు దక్కేది. ఇదేనా ఫలితం? ఆరోగ్య బీమా మీద పన్నులు తగ్గించమంటే పార్లమెంటు నుంచి ఆయనను బయటకు పంపిస్తారా.? ఇది ప్రజాస్వామ్యమా? లేక గళం నొక్కే కుట్ర రాజకీయమా.? నిజము, మాట్లాడే వాళ్లకు ఇదే పరిస్థితి. రేపు మన మాట ఎవరు వినాలి? ఇది కేవలం ఒక వ్యక్తి విషయం కాదు ప్రతి సామాన్యుడికి సంబంధించినటువంటి విషయం సత్యం మాట్లాడితే సస్పెన్షన్ చేస్తారా? ఆయన పార్లమెంటులో మాట్లాడుతూ ఐదు కిలోల రేషన్ కోసం వెళితే వేలిముద్ర వేయించుకుంటున్నారు. సామాన్య రైతులు యూరియా తీసుకోవడానికి వెళితే వేలిముద్రలు వేయించుకుంటున్నారు. పెన్షన్ తీసుకోవడానికి వెళితే వేలిముద్రలు వేయించుకుంటున్నారు. ఇలా ప్రతి నిత్యవసర వస్తువుకు వేలిముద్ర అవసరమైనప్పుడు ఓటు వేసేటప్పుడు వేలిముద్ర ఎందుకు వేయించుకోరు? పోలింగ్ కేంద్రం వద్ద కూడా వేలిముద్ర, ఆధారిత వ్యవస్థ ఉండాలి కదా ! ఇలాంటి వ్యవస్థ ఉన్నప్పుడు ఓటింగ్ అనంతరం, నకిలీ ఓటింగ్ మరియు అక్రమాలు ఇలాంటి ప్రశ్నలు స్వయంచాలకంగా అంతరించిపోతాయి. ఈ విధంగా పార్లమెంటులో చెడుగుడు ప్రజల పక్షాన ఆడేస్తున్నాడు. అదేవిధంగా దేశంలో టెలికాం సంస్థల మోసాలను, ప్రభుత్వం ఎంపీలకు చెల్లిస్తున్న టెలిఫోన్ బిల్లులు, తదితర అంశాలను సభలో ప్రస్తావించారు. ప్రధాని మోదీ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు పెద్ద షాక్ ఇచ్చాడు. పార్లమెంటు లోపల ఆయన చేసిన వ్యాఖ్యలు, కేంద్రానికి ఆయన వేసిన ప్రశ్నలు సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలు పెద్ద



ఎత్తున వైరల్ అయ్యాయి. ఆమ్ ఆద్మీ పార్టీ నుంచి రాజ్యసభ సభ్యుడు తాజాగా యాన పెళ్లయిన దంపతులకు ఆదాయపు పన్ను ఫైలింగ్ విధానాన్ని ప్రతిపాదించారు. ప్రస్తుత వ్యవస్థలో భార్యాభర్తలు విడివిడిగా పన్ను చెల్లించడం వల్ల ఆర్థిక భారం పెద్ద ఎత్తున పెరుగుతుందని విమర్శించారు. కుటుంబ ఆదాయాన్ని సక్రమంగా పరిగణించి పన్ను స్లాబ్ లను ఆప్టిమైజ్ అంటే సానుకూలంగా వ్యవస్థను అత్యంత ప్రభావవంతంగా, పరిపూర్ణంగా లేదా సాధ్యమైనంత ఉత్తమంగా చేయాలని సూచించారు. ప్రస్తుత విధానములో అన్యాయం ఉందని తెలియజేశాడు. భారతదేశంలో ఆదాయపు పన్ను చట్టం ప్రకారం ప్రతి వ్యక్తి విడిగా ఇన్కమ్ టాక్స్ రిటర్న్ ఫైల్ చేయాలి. ఉదాహరణకు ఇద్దరూ ఏడాదికి 10 లక్షలు సంపాదిస్తే పూర్తి మినహాయింపు, ఓల్డ్ రిజిమ్ వల్ల పన్ను లేదు. కానీ ఒకరు 20 లక్షల రూపాయలు సంపాదిస్తే 30% స్లాబ్ లో 1.92 లక్షలు పన్ను విధించబడుతుంది. సెస్ తో సహా ఇది ఆదాయం అసమాన పంపిణీ ఉన్న కుటుంబాలకు శిక్షలాగా పనిచేస్తుంది. రాఘవ చద్దా ఈ లోపాన్ని హైలెట్ చేసి కుటుంబ యూనిట్ని పరిగణించాలని డిమాండ్ చేశారు. భారతదేశంలో పాత పన్ను విధానం అనేది ఒక సాంప్రదాయ పన్ను నిర్మాణం. ఇది పన్ను చెల్లింపుదారులకు వారి పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించుకోవడానికి అనేక మినహాయింపులు మరియు తగ్గింపులను కల్పించింది ఉదాహరణకు 80 హౌస్ రెంట్ అలవెన్స్ మరియు లీవ్ ట్రావెల్ అలవెన్స్ క్లైమ్ చేసుకునేందుకు అనుమతిస్తుంది. ప్రస్తుతము కొత్త పన్ను విధానం డిఫాల్ట్ గా ఉన్నప్పటికీ వ్యక్తులు ఈ తగ్గింపులో ప్రయోజనాన్ని పొందడానికి ప్రతి సంవత్సరము పాత విధానాన్ని ఎంచుకోవచ్చు. 2024 -2025 ఆర్థిక సంవత్సరానికి (2025-2026 అసెస్మెంట్ సంవత్సరము పాత పన్ను విధానము యధాతథంగా కొనసాగుతుంది. అయితే ప్రతిపాదిత మార్పులు కోరారు జాయింట్ ఫైలింగ్ ను ఐచ్ఛికంగా అందించాలని రాఘవ్ చద్దా పేర్కొన్నారు. దీనితో దంపతులు కలిసి ఆదాయాన్ని రిపోర్టు చేసి, తక్కువ స్లాబ్ ల్లో పన్ను చెల్లించవచ్చు అని అన్నారు. అమెరికా, యూరోపియన్ దేశాలలో ఇలాంటి వ్యవస్థ ఉంది. ఇక్కడ కుటుంబ ఆదాయానికి డబుల్ మినహాయింపు, తక్కువ రేట్లు వర్తిస్తాయి. భారతదేశం ఇది అమలు చేస్తే మహిళల సంపాదన పెరిగి కుటుంబాలు ప్రయోజనం పొందుతాయి.
ప్రభుత్వ ఆదాయంపై ప్రభావము తీవ్రంగా ఉండకపోవచ్చు, ఎందుకంటే చాలామంది ఇప్పటికే విడిగా ఫైల్ ఉన్నటువంటి విషయం మనందరికీ తెలుసు. అమలులో పెను మార్పులు సవాళ్లు
అమలులో ఆదాయ ధ్రువీకరణ, విడాకులు, పొదుపు ఆస్తులపై స్పష్టమైన నిబంధనలు అవసరం, ఇన్కమ్ టాక్స్ విభాగం సాంకేతికంగా సిద్ధంగా ఉంటే సులభం. కుటుంబాల ఆదాయ పెరుగుదల ప్రోత్సాహం, మహిళల ఉద్యోగాలు పెరగడం, పన్ను సర్కారు రెవెన్యూ పెరగడం, అంటే ఎక్కువ ఫైలింగులు. ఈ ప్రతిపాదన బడ్జెట్ సంస్కరణలకు మార్గం సుగము చేస్తుంది. రాఘవ్ చద్దా ప్రతిపాదన ప్రభుత్వ ఆలోచనకు దారి తీస్తే 2027 వ సంవత్సరం బడ్జెట్లో అమలు అవకాశం ఉంది. ఇది పన్ను వ్యవస్థను మరింత న్యాయవంతం చేస్తూ మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కలిగిస్తుంది. ప్రజలందరూ ఆయనకు మద్దతుగా ఉంటారని కోరుకుందాం.

# పేద వర్గాలకు పసలేని బడ్జెట్...

## సిపిఐ నాయకులు బద్దం కృష్ణారెడ్డి

**అనంతగిరి; మార్చి 21ప్రజావినికిడి,**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.3,24,234 కోట్ల బడ్జెట్పై సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బద్దం కృష్ణారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ, బడ్జెట్లో పింఛన్ల పెంపు గురించి ప్రస్తావించకపోవడం, గ్రామీణ ఉపాధి హామీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం తన వాటా 40 శాతం నిధులు కేటాయించకపోవడం, డబుల్ బెడ్రూమ్, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12,000 ఇస్తామని హామీ ఇచ్చి రూ.6,000 కోట్ల కేటాయించడం, కౌలు రైతులకు రూ.15,000, ప్రతి మహిళకు రూ.25,000 ఆర్థిక సహాయం, తులం బంగారం వంటి హామీలపై ఆర్థిక శాఖ మంత్రి స్పష్టత ఇవ్వకపోవడం, రేషన్ కార్డుల విషయంలో అదనపు నిధులు కేటాయించకపోవడం వంటి అంశాలపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఏపీలో రేషన్ షాపుల్లో మళ్ళీ కిరోసిన్ పంపిణీ.

## వచ్చే సోమవారం నుంచి లీటరు చొప్పున కిరోసిన్ పంపిణీ.

**అమరావతి మార్చి 21ప్రజావినికిడి,**



హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల ప్రభావంతో విశాఖపట్నానికి ఈ నెల 21వ తేదిన రావాల్సిన గ్యాస్ నౌక 26వ తేదిన చేరనున్నట్టు కేంద్రం సమాచారం ఇచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అప్పటి వరకు సరఫరాలో అంతరాయం లేకుండా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రస్తుతం గ్యాస్ కొరత నేపథ్యంలో కేంద్రం కేటాయించిన 2800 కిలో లీటర్ల కిరోసిన్ ను వచ్చే సోమవారం నుంచి రేషన్ ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల్లో లీటరు చొప్పున పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

# కుళ్లిపోయిన పదార్థాలతో సమోసాలు

## కుళ్లిన గుడ్లతో ఎగ్‌ఫఫ్స్ తయారీ

### పాతపబస్తీ కుల్సుంపురాలో అధికారుల దాడి -అక్రమంగా నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్ట్

హైదరాబాద్,**మార్చి 21ప్రజావినికిడి,**


హైదరాబాద్ లోని కుల్సుంపురా ప్రాంతంలో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. కుళ్లిపోయిన పదార్థాలతో సమోసాలు, పఫ్స్ తయారు చేసి నగరంలోని ప్రముఖ హోటళ్లకు సరఫరా చేస్తున్న నిందితుడిని అధికారులు అరెస్ట్ చేశారు. అబ్దుల్ అనే వ్యక్తి అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలతో ఆహారం తయారు చేస్తున్నట్లు దర్యాప్తులో బయటపడింది. ముఖ్యంగా కుళ్లిపోయిన గుడ్లతో ఎగ్ పఫ్స్ తయారు చేసి హోటళ్లకు పంపిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయం తెలిసిన వెంటనే అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పెద్ద మొత్తంలో పాడైన, నాసిరకం ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఊఈం÷ అధికారులు కేసు నమోదు చేసి అబ్దుల్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో కుల్సుంపురా ప్రాంతంలో తయారవుతున్న ఫుడ్ ఐటమ్స్‌పై ప్రజలు అప్రమత్తంగా ఉండలని అధికారులు తెలిపారు. ఇందుకు సంబంధించిన వీడియోను హైదరాబాద్ పోలీసులు సోషల్ మీడియాలో ఓ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో అపరిశుభ్ర పరిస్థితుల్లో తయారవుతున్న ఆహారం కనపడుతుంది. హైదరాబాద్ ఫుడ్ అడల్టేష్రన్ సర్వేలేన్స్ టీం, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, కులసుంపుర పోలీస్ సమన్వయంతో ఈ దాడి చేపట్టారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన ఈ దాడిలో 73 ఏళ్ల అబ్దుల్ రషీద్ అనే వ్యక్తి ఎలాంటి చట్టబద్ధ అనుమతులు లేకుండా సమోసాల తయారీ యూనిట్ నిర్వహిస్తున్నట్లు బయటపడింది. అతనికి ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్, ్÷ర్ సేఫ్టీ క్లియరెన్స్ ఏదీ లేకపోవడం గమనార్హం. దర్యాప్తులో భాగంగా కుళ్లిపోయిన గుడ్లు, పలుమార్లు వాడిన వంటనూనె వంటి నాసిరకం పదార్థాలతో ఆహారం తయారు చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ యూనిట్‌లో అపరిశుభ్ర పరిస్థితుల్లో సమోసాలు, ఇతర ఫుడ్ ఐటమ్స్ తయారు చేసి నగరంలోని వివిధ ప్రాంతాలకు సరఫరా చేస్తున్నట్లు తేలింది. దాడి సమయంలో సుమారు రూ.5 లక్షల విలువైన నాసిరకం ఆహార పదార్థాలు, ముడి సరుకులు, యంత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో వివిధ రకాల సమోసాలు, మైదా, స్వీట్ కార్న్ వంటి ముడి పదార్థాలు కూడా ఉన్నాయి. నిందితుడు అబ్దుల్ రషీద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేశారు. హైదరాబాద్ సిటీ పోలీసులు ఆహార కల్తీపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు అప్రమత్తంగా ఉండి ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలని సూచించారు.

# మొయినాబాద్ ఫామ్‌హౌజ్ సీజ్

## అసైన్డ్ భూమిలో రోహిత్ రెడ్డి ఫామ్‌హౌజ్

## రెవెన్యూ విచారణలో బాగోతం బట్టబయలు

**హైదరాబాద్,మార్చి 21ప్రజావినికిడి,):**




మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి చెందిన మొయినాబాద్ ఫామ్ హౌస్ వ్యవహారం ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. అజీజ్ నగర్‌లోని సర్వే నెంబర్ 177/33 పరిధిలో ఉన్న సుమారు 2.20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఈ ఫామ్ హౌస్ పూర్తిగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమిలో కట్టినట్లు రెవెన్యూ అధికారులు జరిపిన విచారణలో నిర్ధారణ అయ్యింది. మొయినాబాద్ పోలీసులు ఫామ్‌హౌస్‌ను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డ్రగ్స్ పార్టీ నిర్వహించిన సమయంలో ఫామ్‌హౌస్‌లో జరిగిన పార్టీకి హాజరైన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు సీజ్ చేశారు. ఈ ఫామ్‌హౌస్‌ను అసైన్డ్ భూమిలో నిర్మించినట్లు రెవెన్యూ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. 2006లో ఈ భూమి రోహిత్ రెడ్డి తండ్రి విఠల్ రెడ్డి పేరుతో రిజిస్ట్రేషన్న్ అయినట్లు రికార్డులు చెబుతున్నప్పటికీ, భూభారతి రికార్డుల ప్రకారం అది జంగయ్య అనే వ్యక్తి పేరు మీద ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అసలు ప్రభుత్వానికి చెందిన అసైన్డ్ భూమిపై రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందనే అంశంపై ప్రస్తుతం రెవెన్యూ , పోలీస్ యంత్రాంగం లోతుగా ఆరా తీస్తోంది. ఈ అక్రమ నిర్మాణంపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసిన రెవెన్యూ శాఖ, ఫామ్ హౌస్‌ను సీజ్ చేయాల్సిందిగా ఇప్పటికే అధికారులకు నివేదిక అందించింది. పోలీసుల విచారణలో భాగంగా ప్రస్తుతం ఈ ఫామ్ హౌస్ వారి కస్టడీలోనే ఉంది. అక్కడికి పార్టీ కోసం వచ్చిన వారి విలాసవంతమైన వాహనాలను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదు లగ్జరీ కార్లను సీజ్ చేసి, ఆ సమాచారాన్ని కోర్టుకు నివేదించారు.

# శ్రీవారిని దర్శించుకున్న చంద్రబాబు కుటుంబం

## ఘనంగా స్వాగతించి, వేదాశీర్వచనం చేసిన పండితులు -వెంగమాంబ అన్నసత్రంలో భక్తులకు ఆహారం వడ్డింపు

## ఏఐ ద్వారా దర్శనం సులువు చేసే చర్యలు -భక్తులను నేరుగా కలుసుకుని చర్చించి చంద్రబాబు





**తిరుమల, మార్చి 21ప్రజావినికిడి,**


సీఎం చంద్రబాబు కుటుంబం తిరుమల శ్రీవారిని దర్శించుకుంది. మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా శ్రీవారి సేవలో చంద్రబాబు కుటుంబం పాల్గొంది. ఆలయ మహాద్వారం వద్ద వారికి ఈవో, అర్చకులు ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనాలు ఇచ్చి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో భక్తులకు చంద్రబాబు కుటుంబం స్వయంగా వడ్డించింది. దేవాన్ష్ పేరుతో ఒక్క రోజు అన్నదాన వితరణకు రూ.44 లక్షల విరాళం అందించారు. వెంగమాంబ సత్రం నుంచి పద్మావతి వసతిగృహానికి వెళ్తూ సీఎం మధ్యలో ఆగారు. లేపాక్షి కూడలిలో భక్తులతో మాట్లాడారు. ఓ చిన్నారిని ఎత్తుకుని ముద్దాడారు. భక్తుల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. అనంతరం తిరుమలలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. తితిదే ఆలయాలను అత్యంత ఆధునాతన ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. తిరుమలలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. ముందస్తుగా గుర్తించి వెంటనే పరిష్కారం చూపే విధంగా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భక్తులు క్యూలైన్లలోకి ప్రవేశించిన సమయం నుంచి.. శ్రీవారి దర్శనం పూర్తి చేసి తిరుగు ప్రయాణం అయ్యే వరకు.. వారికి అందుతున్న సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమలలో సామాన్య భక్తుడిలా మారిపోయారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆయన తన కాన్వాయ్‌ను పక్కన పెట్టి, తిరుమల వీధుల్లో కాలినడకన తిరుగుతూ భక్తులతో ముఖాముఖి మాట్లాడారు. భక్తుల కష్టసుఖాలను, టీటీడీ అందిస్తున్న సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. తిరుమల ప్రసాదం విశిష్ఠతను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రాధాన్యతని భక్తులతో అన్నారు. గతంతో పోలిస్తే లడ్డూ నాణ్యత, రుచి చాలా బాగుందని భక్తులు ముఖ్యమంత్రికి వివరించారు. దర్శనం కోసం వేచి ఉండే సమయాన్ని మరింత తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పలువురు భక్తులు ఈ సందర్భంగా సీఎంను కోరారు. భక్తుల విజ్ఞప్తిపై స్పందించిన చంద్రబాబు, శ్రీవారి దర్శనాన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను వినియోగించబోతున్నామని వెల్లడించారు. టెక్నాలజీ సాయంతో క్యూ లైన్ల నిర్వహణను క్రమబద్ధీకరించి, భక్తులకు తక్కువ సమయంలోనే స్వామివారి దర్శనం కలిగేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. మరోవైపు.. తిరుమల పర్యటనను ముగించుకొని రోడ్డు మార్గాన మంత్రి లోకేష్, భువనేశ్వరి, దేవాన్ష్ రేణిగుంట విమానాశ్రయానికి బయలుదేరారు .

# తిరుమలలో ఆహార పరీక్షా కేంద్రం

## ఫుడ్ ల్యాబ్‌ను ప్రారంభించిన చంద్రబాబు

**తిరుమల,మార్చి21(ఆర్ఎన్ఎ):**

తిరుమలలోని పిండి మర ప్రాంతంలో నూతనంగా నిర్మించిన 'వాటర్ అండ్ ఫుడ్ అనాలసిస్ ల్యాబ్' ను



సీఎం చంద్రబాబు ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో టీటీడీ ఈ ల్యాబ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. సుమారు రూ.25 కోట్ల ఖర్చుతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా దీనిని తీర్చిదిద్దారు. సుమారు 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, రెండు అంతస్తుల్లో ఈ ల్యాబ్‌ను నిర్మించారు. ల్యాబ్‌లో సుమారు 50 రకాల అత్యాధునిక యంత్రాలను అమర్చారు, ఇవి ఆహార పదార్థాల్లోని అతి సూక్ష్మమైన లోపాలు కూడా గుర్తించగలవు. భక్తులకు అందించే అన్నప్రసాదాలు , లడ్డూ ప్రసాదాల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, టీటీడీ చైర్మన్, ఈవోతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. భక్తుల భద్రత, సౌకర్యాల పర్యవేక్షణ కోసం తిరుమలలో ఏర్పాటు చేసిన 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్' ప్రాధాన్యతను సీఎం వివరించారు. పారిశుద్ధ్యం నుంచి భద్రత వరకు ప్రతి అంశాన్ని ఈ వ్యవస్థ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడటమే తమ లక్ష్యం అని స్పష్టం చేశారు.

# పశు పోషకులకు ఊరట

## రుసుములపై సడలింపులు జారీ -మంత్రి అచ్చన్నాయుడు వెల్లడి

**అమరావతి,మార్చి 21ప్రజావినికిడి,**




పశుసంవర్ధక రంగానికి ఏపీ సర్కార్ భారీ ఊరట కల్పించింది. పట్టణాల్లో పశుపోషకులకు అభివృద్ధి ఛార్జీల నుంచి మినహాయింపునిచ్చింది. భవన అనుమతుల రుసుములో సడలింపులు చేసింది. ఈ సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో పశుసంవర్ధక రంగాన్ని బలోపేతం చేస్తూ పశుపోషకులు, చిన్నరైతులకు పెద్దఎత్తున ఊరటనిచ్చేలా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఏపీలోని పట్టణ స్థానిక సంస్థలు, పట్టణ అభివృద్ధి సంస్థల పరిధిలో డెయిరీ ఫారాలు, గొర్రెలు/మేకల పెంపకం కేంద్రాలు, పందుల పెంపకం యూనిట్లు, ఇతర పశుసంవర్ధక ఫారాలకు బెటర్‌మెంట్, డెవలప్‌మెంట్ ఛార్జీలు మినహాయింపునిచ్చినట్లు మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ ఫారాలకు భవన అనుమతి/లైసెన్స్ రుసుమును గ్రామ పంచాయతీల్లో వసూలు చేసే రుసుముకు సమానంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్ణయం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పశుపోషణపై ఆధారపడిన రైతులు, చిన్న వ్యవసాయదారులకు ఆర్థిక భారం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని మంత్రి చెప్పుకొచ్చారు. ఈ నిర్ణయంతో మరింత మందికి స్వయం ఉపాధి, సమృద్ధి లభిస్తుందని వెల్లడించారు. గత జూన్‌లో జరిగిన సీఎం కాంక్లేవ్ మీటింగ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మాది..ప్రారంభం మీదా?

## కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శలు -సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ

**సిద్దిపేటమార్చి 21ప్రజావినికిడి,**

'మాదేమో శ్రమ ఫలితం.. మీదేమో ప్రారంభ శిలాఫలకమా? ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం మేము పూర్తి చేస్తే ప్రారంభం మాత్రం మీరు చేస్తారా?' అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 22న సిద్దిపేటకు ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి వస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన రాసిన బహిరంగ లేఖను శనివారం క్యాంపు కార్యాలయంలో విలేకరుల ఎదుట విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలమే ఈ పామాయిల్ ఫ్యాక్టరీ అని.. కాళేశ్వరంను కూలేశ్వరంగా మాట్లాడిన చేతుల మీదుగా ఈ ఫ్యాక్టరీ ప్రారంభించడం శోచనీయమని అన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీకి రూ.300 కోట్ల నిధుల కేటాయింపులు జరిగాయన్నారు. నర్మెట్ట గ్రామ రైతుల సహకారంతో టీజీఐఐసీ ద్వారా 62 ఎకరాల భూమిని ఫ్యాక్టరీ



నిర్మాణం కోసం సేకరించామన్నారు. ఫ్యాక్టరీ ఏర్పాటు, పామాయిల్ తోటల సాగులో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఇన్నాళ్లు తమ నియోజకవర్గాన్ని పట్టించుకో లేదని, గతంలో తాను ఆరోగ్య శాఖ మంత్రిగా మం జూరు చేసి నిర్మించిన సెంట్రల్ డ్రగ్ స్టోర్, ఆయుష్ హాస్పిటల్, ప్రైమరీ హెల్త్ సెంటర్, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లను ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారంటూ విమర్శించారు. అదేవిధంగా కక్షతో రద్దు చేసిన సిద్దిపేట అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1070 కోట్ల నిధులు తిరిగి ఇవ్వాలనీ, సిద్దిపేట నియోజకవర్గంలో రుణమాఫీ కాని సగం మంది రైతులకు రుణమాఫీ చేయాలని, మూడుసార్లు ఎగ్గొట్టిన రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

**22,819 మంది రైతులకు రుణమాఫీ కాలేదు**

సిద్దిపేట నియోజకవర్గంలో 22,819 మంది రైతులకు రుణమాఫీ కాలేదని.. తమ రైతులకు సంబంధించిన దాదాపు రూ.300 కోట్ల రుణమాఫీ నిధులను విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మూడుసార్లు ఎగ్గొట్టిన దాదాపు రూ.170 కోట్ల రైతుభరోసా డబ్బులను ఇచ్చి వెళ్తారని రైతులు ఆశపడుతున్నారంటూ సీఎంను ఉద్దేశించి అన్నారు. వడగండ్ల వర్షాలతో నష్టపోయిన రైతులకు రావాల్సిన పరిహారం మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండు భూపేష్, రాధాకృష్ణ శర్మ, మాణిక్యరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.


# రుణ విముక్తి చర్యలను పట్టించుకోని బడ్జెట్


Image credit: twitter.com/Bhatti_Mallu

**మార్చి 21ప్రజావినికిడి,**
దాదాపు రెండున్నరేళ్లు కావస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏం గొప్ప పనులు చేశారంటే ఏమీ లేదు. ఉన్న అప్పులకు మిత్తీలు కట్టడం, కొత్తగా అప్పులు తేవడం తప్ప, తెలంగాణను రుణం నుంచి విముక్తి చేసే ఆలోచన ఒక్కటీ కానరాలేదు. కెసిఆర్‌ను మించి అప్పులు చేస్తూ పోతే మరో వంద ఏళ్లయినా అప్పులు తీరవు. దీనిపై ఆలోచన, ప్రణాళిక లేకుండా బడ్జెట్ ప్రసంగాలు సాగుతున్నాయి. మేము ఎంచుకున్న లక్ష్యాల వైపు అడుగులు వేయడంలో ఎన్ని అడ్డంకులు ఎదురైనా, లెక్క చేయకుండా ముందుకు సాగుతున్నాం. ఈ రెండేళ్లలోనే రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు తీసుకురాగలిగాం. ప్రజల నుంచి పన్నుల రూపంలో వచ్చిన సొమ్మును, తిరిగి వారి అభ్యున్నతి కోసమే వెచ్చిస్తున్నాం ఆర్థిక మంత్రిగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క గొప్పగా చెప్పుకున్నారు. కానీ డబ్బు ఆదా చేయడం, వృధా చేయకుండా ఉండేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఎక్కడా ప్రస్తావించలేదు. ఎక్కడ వృధా అవుతుందో కూడా గుర్తించలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. గ్రామాలను స్వయం సమృద్ధి దిశగా ప్రోత్సహించే ప్రయత్నం జరగడం లేదు. ఎంపిలు, ఎమ్మెల్యేలకు డబుల్ పెన్షన్లు, లక్షల్లో జీతాలు ఎందుకో చెప్పడం లేదు. కిలో రూపాయి బియ్యం వృధాను అరికట్టడం లేదు. పెన్షన్ల వృధాను గుర్తించడం లేదు. ఇవన్నీ కట్టడి చేస్తే కొంతయినా మిగులుబాటు ఉంటుంది. ఇకపోతే కేవలం సంక్షేమం తప్ప అభివృద్ధి జరగడం లేదు. రోడ్లు అధ్వాన్నంగా ఉన్నా, వాటిని పట్టించుకోవడం లేదు. వెలుగుమట్లలో పేదల ఇళ్లు కూల్చిన ఘనత వీరిది. వేల ఎకరాల దేవాదాయ భూములు అన్యాక్రాంతం అయి, దేవాలయాలు పాడుబడ్డా పట్టింపు లేదు. ఉత్సవాలు నిర్వహించుకోవడం తప్ప దేవాదాయశాఖ మంత్రికి ఏ భూమి ఎక్కడ ఉందో లేదో తెలియదు. రోడ్లు ఎలా ఉన్నాయో రోడ్లు భవనాల శాఖ మంత్రికి తెలియదు. ప్రభుత్వమంటే పంచి పెట్టడం కాదు. ఆదాయాన్ని ఆదా చేయాలి. అప్పులు లేకుండా చేయాలి. అలా కాకుండా సంక్షేమాల పేరుతో దుబారా చేయడం వల్ల అభివృద్ధి ఆగిపోతోంది. తొమ్మిది సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ప్రజలందరి ఆరోగ్యసేవలకు, జీవన భద్రతకు కట్టుబడి ఉన్నట్లు బడ్జెట్‌లో ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఇది కేవలం రేషన్ కార్డులు ఉన్నవారికే అని చెప్పకనే చెప్పారు. రేషన్ కార్డుల్లో బోగస్ ఎత్తివేస్తే అనేకమంది పేదలకు లబ్ధి చేకూరుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల ప్రమాద జీవిత బీమా కల్పించే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బడ్జెట్‌లో ప్రకటించారు. ఇది ఎవరికన్నది స్పష్టత లేదు. అన్ని కుటుంబాలకు వర్తిస్తుందా అన్నది చెప్పాలి. ఇకపోతే ఆసుపత్రులు కునారిల్లుతున్నాయి. వాటిని పటిష్టం చేయాల్సి ఉన్నా గత రెండేళ్లుగా ఎలాంటి ప్రయత్నం జరగలేదు. హాస్టళ్లునరక కూపాలుగా ఉన్నా వాటిని ఉద్ధరించలేదు. ఉన్న స్కూళ్లను సంస్కరించడం లేదు. కానీ కొత్తగా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఏకంగా రూ. 5 వేల కోట్లు కేటాయించింది. పేదలకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా వారి జీవితాల్లో అక్షర వెలుగులు నింపాలన్న లక్ష్యం మంచిదే. కానీ ఉన్న స్కూళ్లను బాగుచేసి, అధ్యాపకులను భర్తీ చేస్తే మంచిది. ఇకపోతే మూసీ కాలుష్యం నుంచి రాజధానివాసులకు విముక్తి కల్పించాలనే సంకల్పం ఆహ్వానించదగ్గదే. గత బడ్జెట్ అంచనాలకన్నా అదనంగా పెంచిన రూ.43 వేల కోట్ల బడ్జెట్ ఆదాయ అంచనాలలో ఏ పద్దు కింద ఎంత పెరుగుతుందనేది రాష్ట్ర ప్రభుత్వం ఉజ్జాయింపుగా తెలిపింది. పన్నులద్వారా రూ.14 వేల కోట్లు, కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లలో రూ.13 వేల కోట్లు, పన్నేతర ఆదాయం రూ.6,412 కోట్లు, కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా కింద రూ.3,710 కోట్లు, కొత్త రుణాలు రూ.5,325 కోట్లు అదనంగా వస్తాయని ప్రభుత్వం వివరించింది. ఈ అంచనాల ప్రకారమే పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు పెంచింది. కానీ ఆదాయం అదనంగా పెరుగుతుందని పెట్టుకున్న లక్ష్యాల్లో అన్నీ నెరవేరతాయా అనేది ఇప్పుడే చెప్పలేని పరిస్థితి. కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లు వచ్చే ఏడాది అదనంగా రూ.13 వేల కోట్లు పెరుగుతాయని తెలిపింది. కానీ గత కొన్నేళ్లుగా ఈ పద్దు కింద కేంద్రం నుంచి బడ్జెట్‌లో పెట్టుకున్న అంచనా ప్రకారం నిధులు రాలేదు. కేంద్ర గ్రాంట్లుగా రూ.22,782.50 కోట్లు వస్తాయని గత బడ్జెట్‌లో అంచనా వేస్తే రూ.11,161 కోట్లే వచ్చినట్లు సవరణ పద్దు వివరించింది. రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న మొత్తం ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలు, రిటైర్డ్ ఉద్యోగులకు పింఛన్లు, పాత బాకీలపై వడ్డీలు, అసలు సొమ్ము కిస్తీల చెల్లింపులు, రెవెన్యూ ఖర్చులతో పోతున్నందున సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా తీసుకునే రుణాలే కీలకంగా మారనున్నాయి. ప్రస్తుత ఏడాదిలో బహిరంగ మార్కెట్ నుంచి రూ.64,539 కోట్ల కొత్త రుణాలు తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నా రూ.67,539 కోట్లను సేకరించారు. ఇక వచ్చే ఏడాదికి బహిరంగ మార్కెట్ నుంచి రూ.73,383 కోట్లు, ఇతర మార్గాల్లో మరికొన్నికలిపి మొత్తం రూ.82,870 కోట్ల కొత్త రుణాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలతో ఆర్థిక అస్థిరత నెలకొన్న తరుణంలో అందుకు అనుగుణంగా కూడా ఆలోచన చేయకపోవడం గమనార్హం. ఎప్పటికైనా ఉచిత పథకాలు తగ్గించుకోవడం, ఖర్చులు తగ్గించుకోవడం చేయనంత వరకు బడ్జెట్ కేటాయింపులు ఘనంగానే ఉంటాయి. ఆయరణలో దెబంతింటాయి.

# తీవ్ర రూపం దాలుస్తోన్న ఇరాన్ యుద్ధం

**దాడులను తీవ్రతరం చేసిన ఇరాన్ -హిందూ మహాసముద్రం పైకి బాలిస్టిక్ క్షిపణుల ప్రయోగం**



**టెహ్రాన్,మార్చి 21ప్రజావినికిడి,**
రోజురోజుకూ ఇరాన్ యుద్ధం తీవ్రరూపం దాల్చుతోంది. ఈ క్రమంలోనే హిందూ మహాసముద్రం పైకి ఇరాన్ రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. ఇలా ఇరాన్ తన దాడులను తీవ్రతరం చేసినట్టు తెలుస్తోంది. ఏకంగా 4 వేల కిలోమీటర్ల దూరంలోని యూఎస్, యూకేల సంయుక్త సైనిక స్థావరమే లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణుల ను ప్రయోగించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. హిందూ మహాసముద్రంలోని డియేగో గార్సియా దీవిలోగల సైనిక స్థావరంపై ఇరాన్ ఈ మిసైల్స్‌ను ప్రయోగించిందని సమాచారం. చాగోస్ ద్వీపసముదాయంలో ఇదొక భాగం. మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ ప్రయోగించిన తొలి మిసైల్ మార్గమధ్యంలోనే విఫలమైంది. మరో మిసైల్‌పై ఒక అమెరికా యుద్ధ నౌక క్షిపణి విధ్వంసక రాకెట్‌ను ప్రయోగించింది. ఈ దాడిలో రెండో మిసైల్ ధ్వంసమైందా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ వార్తలపై అమెరికా ఇంకా స్పందించ లేదు. ఇప్పటివరకూ ఇరాన్ మిసైల్ దాడులు పశ్చిమాసియాకే పరిమితమయ్యాయి. తాజాగా హిందూ మహాసముద్రంలోని దీవిని ఇరాన్ టా÷-గ్గ÷ట్ చేసిందన్న వార్తలు కలకలం రేపుతున్నాయి. ఇదే నిజమైతే ఐరోపా ఖండంలోని పలు యూఎస్ సైనిక స్థావరాలు ఇరాన్ దాడుల పరిధిలోకి వచ్చినట్టు అవుతుందని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇటీవల శ్రీలంకకు దక్షిణాన హిందూ మహాసముద్ర జలాల్లో ఒక ఇరాన్ యుద్ధ నౌకను అమెరికా సబ్‌మెరైన్ ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. టార్పిడో ప్రయోగంతో తీవ్రంగా దెబ్బతిన్న ఇరాన్ నౌక నీట మునిగిపోయింది. ఈ ఘటనలో సుమారు 85 మంది మరణించారు. భారత్‌లో జరిగిన మిలన్-2026 నావికాదళ విన్యాసాల్లో పాల్గొన్న ఇరాన్ నౌక తిరిగి వెళుతున్న సమయంలో అమెరికా దాడి చేసింది. ఇరాన్ నావికా దళాన్ని నిర్వీర్యం చేయడం తమ ప్రాథమిక లక్ష్యాల్లో ఒకటని అమెరికా అప్పట్లో పేర్కొంది. అయితే ఈ క్షిపణులను ఎప్పుడు ప్రయోగించారన్న దానిపై స్పష్టత లేదు.

డిగో గార్సియా హిందూ మహాసముద్రంలో యూఎస్-యూకేకు ఉన్న వ్యూహాత్మక సైనిక స్థావరం. హిందూ మహాసముద్రంలో 60 దీవుల సముదాయం చాగోస్. అందులో అతిపెద్దదే డిగో గార్సియా. ఆఫ్రికా, పశ్చిమాసియాలోని కార్యకలాపాల కోసం అమెరికా దీనిని ప్రధానంగా వినియోగిస్తోంది. ఇదిలాఉంటే.. హర్మూజ్ జలసంధిని తెరిపించేందుకు, ఇరాన్‌కు చెందిన ఖర్గ్ ఐలాండ్‌ను ఆక్రమించే అవకాశాలను అమెరికా పరిశీలిస్తోందని వార్తలు వస్తున్నాయి. ఆ క్రమంలోనే పశ్చిమాసియాలో మరో మూడు యుద్ధనౌకలను మోహరించేందుకు అమెరికా సిద్ధమైంది. యూఎస్ఎస్ బాక్సర్, మరో రెండు యుద్ధనౌకలు దాదాపు 2,500 మంది నౌకాదళ సిబ్బందితో పశ్చిమాసియా దిశగా వెళ్తున్నట్లు అమెరికా అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యానికి చెందిన యాంఫిబియస్ అసాల్ట్ షిప్ యూఎస్ఎస్ ట్రిపోలీ పశ్చిమాసియా వైపు కదులుతున్నట్లు తెలుస్తోంది. ఈ పరిణామాల వేళ..ఈ క్షిపణుల ప్రయోగం గురించి వెలుగులోకి వచ్చింది. తమవద్ద క్షిపణుల పరిధి 2000 కి.మీ. వరకు ఉంటుందని ఇటీవల ఇరాన్ విదేశాంగ మంత్రి వెల్లడించారు. కానీ చెప్పిన దానికంటే ఇరాన్ వద్ద ఉన్న మిస్సైళ్ల పరిధి చాలా ఎక్కువే ఉండొచ్చని తాజా ఘటన వెల్లడి చేస్తోంది.

# యుఎన్ఐ ఆఫీసు స్వాధీనం

**జర్నలిస్టులను బయటకు పంపిన పోలీసులు**

**హైకోర్టు ఆదేశాలతో కేంద్రం నిర్ణయం**




**న్యూఢిల్లీ,మార్చి 21ప్రజావినికిడి,**
దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా వార్తా ఏజెన్సీ యుఎన్ఐ ఆఫీసును శుక్రవారం రాత్రి మూసివేశారు. పారామిలిటరీ దళాలు, ఢిల్లీ పోలీసులు సంయుక్తంగా ఆ ఆఫీసుపై దాడి చేశాయి. సుమారు 50 మంది జర్నలిస్టులను ఆ ఆఫీసు నుంచి బయటకు గెంటివేశారు. భూ వివాదం నేపథ్యంలో కోర్టు ఆదేశాల ప్రకారం రఫీ మార్గ్‌లో ఉన్న యూఎన్ఐ ఆఫీసును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం లాండ్ అండ్ డెవలప్మెంట్ ఆఫీసర్లకు రక్షణ కల్పించేందుకు యూఎన్ఐ సిబ్బందిని ఖాళీ చేయించినట్లు డిప్యూటీ కమిషనర్ సచిన్ శర్మ తెలిపారు.అయితే తమకు ఎటువంటి నోటీసు ఇవ్వలేదని యూఎన్ఐ తన ప్రకటనలో తెలిపింది. బలవంతంగా ఆఫీసును ఖాళీ చేయించినట్లు ఆ సంస్థ ఆరోపించింది. కొందరు ఉద్యోగులను ఈడ్చుకెళ్లారని యూఎన్ఐ పేర్కొన్నది. న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన భూకేటాయింపును రద్దు చేయడంతో శుక్రవారం రాత్రి పోలీసుల యూఎన్ఐ ఆఫీసును సీజ్ చేశారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో యూఎన్ఐ ఆఫీసును ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రభుత్వ చర్య పత్రికా స్వేచ్ఛపై దాడిగా యూఎన్ఐ పేర్కొన్నది. నాలుగు దశాబ్దాల క్రితం కేటాయించిన భూమిపై ఏజెన్సీ ఇంత వరకు నిర్మాణం చేపట్టలేదని హైకోర్టు తన తీర్పులో పేర్కొన్నది.1979 భూ కేటాయింపు చట్టం ప్రకారం భూమి తీసుకున్న రెండేళ్లలోనే నిర్మాణాన్ని చేపట్టాలి, కానీ యూఎన్ఐ ఆ పనిచేయలేదని హైకోర్టు వెల్లడించింది.

# డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు

**అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్న అధికారులు**

**రంగారెడ్డి,మార్చి 21ప్రజావినికిడి,**తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ దూకుడు పెంచింది. ఈ కేసు తాజాగా కీలక మలుపు తిరిగింది. డ్రగ్ పెడ్లర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అభిషేక్ సింగ్‌ను సిట్ బృందం అదుపులోకి తీసుకుంది. నిందితుల్లో ఒక్కరైన కౌశిక్ రవి ఇచ్చిన సమాచారంతో నాలుగు బృందాలుగా ఏర్పడిన సిట్ ఎట్టకేలకు అతణ్ని పట్టుకుంది. హైదరాబాద్‌లోనే అభిషేక్ సింగ్‌ను అదుపులోకి తీసుకోవడం గమనార్హం. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ పార్టీకి అభిషేక్ సింగ్ డ్రగ్స్ సప్లై చేశాడు. హైదరాబాద్ క్షఖీఖీ వద్ద అభిషేక్ సింగ్ నుంచి రోహిత్ డ్రైవర్ శరత్ డ్రగ్స్ కొనుగోలు చేశాడు. అనంతరం పార్టీలో నమిత్ శర్మ, రోహిత్ రెడ్డి, రితేశ్‌రెడ్డి, పుట్టా మహేశ్ కుమార్, అర్జున్ రెడ్డి, కౌశిక్ రవి డ్రగ్స్ వినియోగించారు. నమిత్ శర్మ మూడు రకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రక్త పరీక్షల్లో బయటపడగా.. పైలట్ రోహిత్ రెడ్డి, రితేశ్ రెడ్డి, అర్జున్ రెడ్డి మద్యంలో కొకైన్ కలుపుకుని తాగినట్లు వైద్య పరీక్షల్లో తేలింది. ÷ూజాగా, అభిషేక్ సింగ్ పోలీసులకు చిక్కడంతో మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అభిషేక్ సింగ్ నుంచి ఇంకా ఎవరెవరూ డ్రగ్స్ కొనుగోలు చేశారు? అనే విషయంపైనా కూపీ లాగుతున్నారు సిట్ అధికారులు. మరోవైపు అతని ఫోన్‌లో కీలక డేటా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు అభిషేక్ సింగ్ సెల్ ఫోన్ డేటాను విశ్లిస్తున్నారు సిట్ అధికారులు.

# పేద ముస్లిం కుటుంబానికి లోకేశ్ హామీ



**గుంటూరు,మార్చి 21ప్రజావినికిడి,** గతేడాది పవిత్ర రంజాన్ సందర్భంగా పేద ముస్లీం మైనార్టీ సోదరుడికి ఇచ్చిన హామీని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. రంజాన్ వేళ మంగళగిరి బస్టాండ్ సమీపంలో ఉండే షేక్ షహెన్నా ఇంటిని మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. అతడి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రి లోకేశ్ ఇఫ్తార్ విందు స్వీకరించారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు సందర్భంగా షహెన్నా నివసిస్తున్న ఇంటిని మంత్రి పరిశీలించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తమ పూర్వీకులు నిర్మించిన రేకుల ఇంటి స్థానంలో నూతన ఇల్లు నిర్మించి తమను ఆదుకోవాలని కుటుంబ సభ్యులు మంత్రి లోకేశ్‌ను కోరారు. షహెన్నా కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, నూతన గృహం నిర్మించి ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో ఏడాది తిరగకముందే నూతన ఇంటిని నిర్మించి షేక్ షహెన్నా కుటుంబసభ్యులకు అప్పగించారు.

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో మంటలు

**డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు క్షేమం**



**విజయనగరంమార్చి 21ప్రజావినికిడి,**
జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. రామభద్రాపురం మండలం తారాపురం వద్ద బస్సులో నుంచి మంటలు చెలరేగాయి. దీంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. భువనేశ్వర్ నుంచి మల్కాన్‌గిరి వెళ్తుండగా వెనుక టైర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. బస్సు వెనుక టైర్ పేలి మంటలు అంటుకోవడంతో అప్రమత్తమైన డ్రైవర్.. వెంటనే ప్రయాణికులను దించేశాడు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఘటన సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉండగా.. ఎవరికీ ఏ గాయం కాలేదు. అయితే బస్సు మాత్రం పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో ఒడిశాకు చెందిన ఒక ఎమ్మెల్యే కూడా ప్రయాణం చేస్తున్నట్లు సమాచారం.కాగా, బస్సు ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ÷ర్ సిబ్బంది వెంటనే అక్కడకు చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఇక పోలీసులు కూడా ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ మార్గాల్లో గమ్యస్థానాలకు పంపించేశారు.

# మొన్న భార్య ...నేడు భర్త ఆత్మహత్య

**కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ బలవన్మరణం**




**కరీంనగర్,మార్చి 21ప్రజావినికిడి,**
కరీంనగర్ టూటౌన్ ఎస్సై చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ నెల 18వ తేదీన చంద్రశేఖర్ భార్య దివ్య ఆత్మహత్యకు పాల్పడింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన చంద్రశేఖర్.. ఇల్లంతకుంట మండలం సీతంపేటలోని అత్తగారింట్లో ఉరివేసుకున్నాడు. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం సీతంపేటకు చెందిన దివ్య(30)కు 2016లో దేసు చంద్రశేఖర్‌తో వివాహమైంది. ప్రస్తుతం వీరు కరీంనగర్‌లోని హనుమాన్‌నగర్‌లో ఉంటుండగా.. చంద్రశేఖర్ టూటౌన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు కొడుకులు.చంద్రశేఖర్ రోజుమాదిరిగా మంగళవారం ఇద్దరు పిల్లలను పాఠశాలలో వదిలి డ్యూటీకి వెళ్లాడు. కాగా దివ్య కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నది. ఈ క్రమంలో మంగళవారం ఉదయం ఆమె గన్నేరుపూలు, ఆకులు మిక్సీ చేసుకొని తాగింది. విషయాన్ని తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పింది. సమాచారం తెలిసిన భర్త దివ్యను హైదరాబాద్‌లోని హాస్పిటల్‌కు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, దివ్య మృతికి చంద్రశేఖర్ కారణమని.. ఆమె అంత్యక్రియల సందర్భంగా ఎస్సైపై సీతంపేట గ్రామస్తులు దాడి చేశారు. ఆ సమయంలో ఆ దాడిని దివ్య తండ్రి అడ్డుకోవడం గమనార్హం. ఈ క్రమంలో భార్య మృతిని తట్టుకోలేని చంద్రశేఖర్ ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఉప్పల్‌లో అభిషేక్ శర్మ

# ఊచకోత!

**• సీజన్ ప్రారంభానికి ముందే సిక్సర్ల వర్షం**



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందే సన్‌రైజర్స్ హైదరాబాద్ వైస్ కెప్టెన్, విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం వేదికగా శనివారం జరిగిన ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులు చేశాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసిన అభిషేక్ శర్మ.. శనివారం సాయంత్రం నిర్వహించిన ప్రాక్టీస్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్-ఏ తరపున బరిలోకి దిగాడు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడిన అభిషేక్ శర్మ 42 బంతుల్లో 94 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అభిషేక్ శర్మతో పాటు హెన్రీచ్ క్లాసెన్(31 బంతుల్లో 49), సలిల్ అరోరా (16 బంతుల్లో 47)రాణించారు. కెప్టెన్ ఇషాన్ కిషన్ మాత్రం 15 బంతుల్లో 18 పరుగులు చేసి వెనుదిరిగాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ -ఏ టీమ్ 9 వికెట్లకు 253 పరుగుల భారీ స్కోర్ చేసింది. సన్‌రైజర్స్-బీ బౌలర్లలో జయదేవ్ ఉనాద్కత్ (5/48) ఐదు వికెట్లతో సత్తా చాటగా.. నితీష్ రెడ్డి(3/32) మూడు వికెట్లు తీసాడు. బ్రైడన్ కార్స్‌కు ఒక వికెట్ దక్కింది. సన్‌రైజర్స్ -బీ టీమ్ తరపున కూడా అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్‌లు ఓపెనర్లుగా బరిలోకి దిగారు. హర్షల్ పటేల్ బౌలింగ్‌లో ఇషాన్ కిషన్ 10 పరుగులే చేసి నితీష్ కుమార్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. రెండోసారి బ్యాటింగ్‌లో అభిషేక్ శర్మ నిరాశపర్చాడు. రెండు భారీ సిక్స్‌లు బాది ప్రఫుల్ హింగే బౌలింగ్‌లో కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. మార్చి 28న డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో చిన్నస్వామి స్టేడియం వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ తమ క్యాంపైన్‌ను ప్రారంభించనుంది. మోకాలి గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. దాంతో ఇషాన్ కిషన్‌కు తాత్కలిక కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.

# యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు..?



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మైనర్ బాలికపై అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న తమ లెఫ్టార్మ్ పేసర్ యశ్ దయాల్‌పై వేటు వేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈ వ్యవహారంపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ అతన్ని జట్టుకు దూరంగా ఉంచారనే విషయం మాత్రం స్పష్టమవుతోంది. అప్‌కమింగ్ ఐపీఎల్ 2026 సీజన్‌కు ఇంకా వారం రోజుల సమయం మాత్రమే ఉండగా.. యశ్ దయాల్ ఇంకా ఆర్‌సీబీ ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొనలేదు. టీమ్ బస్సుపై కూడా యశ్ దయాల్ మినహా జట్టులోని ఆటగాళ్లందరి ఫొటోలు ఉండటం ఈ వార్తలకు బలం చేకూరుస్తోంది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనపై ఐదేళ్లుగా అత్యాచారం చేస్తున్నాడని ఓ యువతి యశ్ దయాల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ కేసు విషయం వెలుగులోకి వచ్చిన కొద్ది రోజులకే మరో అమ్మాయి కూడా తనను అత్యాచారం చేశాడని పోలీసులను ఆశ్రయించింది. ఆమె వయసు 17 ఏళ్లే కావడంతో పోలీసులు పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసుల నేపథ్యంలోనే యశ్ దయాల్‌పై ఆర్‌సీబీ వేటు వేసినట్లు అర్థమవుతుంది. అతని స్థానంలో ఉమేశ్ యాదవ్‌ను తీసుకోవాలని టీమ్‌మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే అతనికి కొన్ని ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయని, దాంతోనే యశ్ దయాల్‌కు ప్రత్యామ్నాయ ప్లేయర్ ఎవరా? అనేది ఆర్‌సీబీ తేల్చుకోలేకపోతుందంట. అత్యాచారం కేసులో అరెస్టు అయి బెయిల్‌పై బయటకు వచ్చిన యశ్ దయాల్.. గత నెల సీక్రెట్‌గా పెళ్లి చేసుకున్నాడు. ఫిబ్రవరి 4న నోయిడాలో పెళ్లి చేసుకున్నట్టు వార్తలు వచ్చాయి. వధూవరుల కుటుంబ సభ్యులతో పాటు అతి కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే ఈ పెళ్లికి హాజరయ్యారు. యశ్ దయాల్ పెళ్లికి క్రికెటర్లు ఎవ్వరూ హాజరుకాలేదు. యశ్ దయాల్.. తన పెళ్లి గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ అతని భార్య శ్వేతా పుందిర్ ఇన్‌స్టా రీల్ ద్వారా తమ పెళ్లి విసయాన్ని బయటపెట్టింది. సోషల్ మీడియా కంటెంట్ క్రియేటర్ అయిన శ్వేతా పుందిర్‌కి ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారు 6 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. అలాగే ఇంటర్నేషనల్ లెజెండ్స్ లీగ్‌లో బ్రాడ్ కాస్టర్‌గా కూడా ఆమె వ్యవహరించింది. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో యశ్ దయాల్ 13 వికెట్లతో కీలక పాత్ర పోషించాడు. ఐపీఎల్ 2023 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ తరపున బరిలోకి దిగిన యశ్ దయాల్.. రింకూ సింగ్ ధాటికి వరుసగా ఒకే ఓవర్‌లో 5 సిక్సర్లు సమర్పించుకున్నాడు. ఈ మ్యాచ్ తర్వాత తీవ్ర డిప్రెషన్‌కు గురైన యశ్ దయాల్ కొన్నాళ్లు ఆటకు దూరంగా ఉన్నాడు.ఐపీఎల్ 2024 సీజన్‌లో యశ్ దయాల్‌ను ఆర్‌సీబీ రూ.3.2 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయగా.. అతను 15 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. దాంతో ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రూ.5 కోట్లకు యశ్ దయాల్‌ను రిటైన్ చేసుకుంది. ఆట పరంగా యశ్ దయాల్ తిరుగులేదు. కానీ అనవసర కేసులతో తన కెరీర్‌ను నాశనం చేసుకున్నాడని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

## సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు

# భారీ ఎదురుదెబ్బ

**• విదేశీ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ దూరం**



ఈ మార్చి 28న ఐపీఎల్ 2026 ప్రారంభం కానుంది. ఈ క్రమంలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. విదేశీ ఆల్‌రౌండర్ జాక్ ఎడ్వర్డ్స్ ఐపీఎల్ 2026 సీజన్ నుంచి తప్పుకున్నాడు. గాయం కారణంగా జాక్ ఈ ఐపీఎల్ సీజన్ మొత్తం దూరంగా ఉండబోతున్నాడు. ఇప్పటికే వెన్ను నొప్పి కారణంగా పాట్ కమిన్స్ కొన్ని మ్యాచులకు దూరంగా ఉండనున్న సంగతి తెలిసిందే. అయితే.. గాయం కారణంగా జాక్ ఈ సీజన్ మొత్తం దూరం కావాల్సి వచ్చింది. ఈ సీజన్‌లో హైదరాబాద్ శిబిరంలో గాయపడిన రెండవ క్రికెటర్‌గా ఎడ్వర్డ్స్ నిలిచాడు. కెప్టెన్ కమిన్స్ ఇప్పుడిప్పుడే వెన్నునొప్పి నుంచి కోలుకుంటున్నాడు. ఈ సీజన్‌లోని మొదటి కొన్ని మ్యాచ్‌లకు కమిన్స్ దూరంగా ఉండనున్నాడు. దీంతో ఇషాన్ కిషన్ జట్టుకు నాయకత్వం వహించనుండగా, అభిషేక్ శర్మ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇదిలా ఉండగా.. మార్చి 19న ముగ్గురు క్రికెటర్లు ఈ సీజన్ నుంచి వైదొలిగారు. ఈ జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడు నాథన్ ఎల్లిస్, రాజస్థాన్ రాయల్స్ నుంచి సామ్ కర్రన్ ఉన్నారు. పంజాబ్ కింగ్స్ కొనుగోలు చేసిన లాకీ ఫెర్గూసన్ సైతం కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో ఈ సీజన్‌కు దురమయ్యాడు. పోటీ నుంచి ఎల్లిస్ నిష్క్రమణను సీఎస్కే సీఈఓ కాశీ విశ్వనాథన్ ఇప్పటికే ధృవీకరించారు. అతని స్థానంలో మరొకరి కోసం ఫ్రాంచైజీ ప్రస్తుతం అన్వేషిస్తోందని పేర్కొన్నారు. ఒట్టోనీల్ బార్ట్‌మన్ పాకిస్థాన్ సూపర్ లీగ్ ఒప్పందం నుంచి వైదొలగడానికి సిద్ధంగా ఉన్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అతడిని తీసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ప్రస్తుతం ఒక విదేశీ ఆల్ రౌండర్ కోసం అన్వేషిస్తున్నాయి.

# భారత క్రికెట్ జట్టు బిజీ షెడ్యూల్స్



క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మార్చి 28న ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు బరిలోకి దిగనుందని తెలిసిందే. అయితే ఐపీఎల్ సీజన్ ముగిసిన వెంటనే భారత జట్టు ఏమాత్రం విరామం లేకుండా అంతర్జాతీయ సిరీస్‌లతో బిజీగా గడపనుంది. బిసిసిఐ టీమ్ ఇండియా ఐర్లాండ్ పర్యటన షెడ్యూల్‌ను తాజాగా విడుదల చేసింది. ఐపీఎల్ ముగిసిన తర్వాత భారత్ వరుసగా అఫ్ఘానిస్థాన్, ఐర్లాండ్, ఇంగ్లాండ్ జట్లతో సిరీస్‌లు ఆడనుంది. దాదాపు మూడేళ్ల విరామం తర్వాత ఇండియా టీం ఐర్లాండ్ పర్యటనకు వెళ్తోంది. గతంలో 2018, 2022, చివరగా 2023లో భారత్ అక్కడ పర్యటించింది. తాజాగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 26, 28 తేదీల్లో బెల్ఫాస్ట్ వేదికగా రెండు టీ20 మ్యాచ్‌లలో ఐర్లాండ్, టీమిండియా తలపడనున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఇప్పటికే టీ20, టెస్టు ఫార్మాట్లకు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కనుక వారు ఐర్లాండ్ సిరీస్‌లో ఆడరు. అయితే ఐర్లాండ్ పర్యటనకు ముందు జూన్ 6 నుండి 20 వరకు అఫ్ఘానిస్థాన్‌తో జరగనున్న ఒక టెస్ట్, మూడు వన్డేల సిరీస్ ఉంది. అఫ్ఘాన్‌తో జరగనున్న వన్డే సిరీస్ లో రోహిత్, కోహ్లీలు మైదానంలోకి సందడి చేయనున్నారు. ఈ సిరీస్ తో స్టార్ బ్యాటర్లు తమ అభిమానులతో పాటు భారత క్రికెట్ అభిమానుల కోసం క్రీజులో నిలిచి పరుగుల వరద పారించనున్నారు. అఫ్ఘానిస్థాన్, ఐర్లాండ్ జట్లతో సిరీస్‌ల అనంతరం, టీమ్ ఇండియా నేరుగా ఇంగ్లాండ్ పర్యటనకు బయలుదేరుతుంది. జూలై 1 నుండి 19వ తేదీ వరకు ఇంగ్లాండ్‌లో 5 టీ20లు, మూడు వన్డేలలో భారత్, ఇంగ్లాండ్ తలపడనున్నాయి. మొత్తానికి ఐపీఎల్ 2026 ముగిసిన తర్వాత భారత క్రికెట్ జట్టు వరుస సిరీస్‌లతో బిజీబిజీగా గడపనుంది. ఈ మేరకు భారత క్రికెట్ బోర్డ్ బీసీసీఐ టీమిండియా వరుస సిరీస్ షెడ్యూల్స్ ప్రకటిస్తోంది.



# ఐపీఎల్‌లో కోహ్లీ-గేల్ బెస్ట్ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 త్వరలో ప్రారంభం కానుంది. టాటా ఐపీఎల్ 2026 2026 మార్చి 28 నుంచి ప్రారంభం కానుంది. దీంతో ఇప్పటి నుంచే టోర్నమెంట్‌పై ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా లీగ్‌లో బెస్ట్ ఓపెనింగ్ జోడీల గురించి ప్రస్తావన వస్తే.. ఎవరెవరి పేర్లు చెప్పాలో తెలిపాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మాజీ కెప్టెన్ ఫాఫ్ డు ప్లెసిస్. ఐపీఎల్ చరిత్రలోనే 8 బెస్ట్ ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్ జోడీలకు ర్యాంకులు ఇచ్చాడు.ఐపీఎల్ 2026 సీజన్‌కు ముందు జరిగిన ఒక కార్యక్రమంలో ఫాఫ్ డు ప్లెసిస్ ఈ ర్యాంకింగ్స్ ప్రకటించాడు. ఇందులో గౌతమ్ గంభీర్ - రాబిన్ ఉతప్ప జోడీకి ఫస్ట్ ర్యాంక్ ఇవ్వడం విశేషం. వీరిద్దరూ కోల్‌కతా నైట్ రైడర్స్ తరపున ఆడుతూ 39 ఇన్నింగ్స్‌ల్లో 1,478 పరుగులు చేశారు. ఇక రెండో స్థానంలో ముంబై ఇండియన్స్‌కు చెందిన రోహిత్ శర్మ - ఇషాన్ కిషన్ జోడీని ఎంపిక చేశాడు. వీరిద్దరూ కలిసి 43 ఇన్నింగ్స్‌ల్లో 1,547 పరుగులు సాధించారు. విరాట్ కోహ్లీ , క్రిస్ గేల్ జోడీకి డు ప్లెసిస్ మూడో ర్యాంక్ ఇచ్చాడు. వీరిద్దరూ కేవలం 28 ఇన్నింగ్స్‌ల్లోనే 1,210 పరుగులు చేశారు. వీరి యావరేజ్ 46.53గా ఉండటం విశేషం. అంతకంటే ముఖ్యమైన విషయం ఏమిటంటే.. వీరిద్దరూ కలిసి ఐపీఎల్‌లో నాలుగు సెంచరీ పార్ట్‌నర్‌షిప్‌లు నెలకొల్పారు. ఒకానొక దశలో వీరిని చూసి బౌలర్లు వణికిపోయేవారు. ఆర్సీబీకి డు ప్లెసిస్ కెప్టెన్‌గా చేసినా సరే.. కోహ్లీ- గేల్ జోడీకి అతడు మూడో ర్యాంక్ ఇవ్వడం విశేషం. బెస్ట్ ఐపీఎల్ ఓపెనర్స్ లిస్టులో మురళీ విజయ్ - మైకేల్ హస్సీ (జూఖ) కి డు ప్లెసిస్ 4వ ర్యాంక్ ఇచ్చాడు. 2011లో చెన్నై టైటిల్ గెలవడంలో వీరి పాత్ర చాలా ఉంది. వీరిద్దరూ కలిసి 1,360 పరుగులు చేశారు. తనతో కలిసి కోహ్లీ ఆడిన ఓపెనింగ్ జోడీకి డు ప్లెసిస్ 5వ స్థానం ఇచ్చారు. వీరిద్దరూ 2023లో ఒక్క సీజన్‌లోనే 939 పరుగులు చేసి రికార్డు సృష్టించారు. మొత్తం మీద 1,890 పరుగులు సాధించి ఆల్-టైమ్ రెండో స్థానంలో ఉన్నారు. ఐపీఎల్ చరిత్రలో 2,000 కంటే ఎక్కువ పరుగులు చేసిన ఏకైక ఓపెనింగ్ పార్ట్‌నర్‌షిప్ డేవిడ్ వార్నర్ - శిఖర్ ధావన్ మాత్రమే. అయినప్పటికీ డు ప్లెసిస్ వీరికి 8వ స్థానం ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అలాగే ఫాఫ్ , రుతురాజ్ గైక్వాడ్ జోడీ కేవలం 19 ఇన్నింగ్స్‌ల్లోనే 884 పరుగులు చేసి 46.52 యావరేజ్ సాధించారు. మొత్తానికి డు ప్లెసిస్ నిలకడ కంటే మ్యాచ్‌ను గెలిపించే ప్రభావం చూపే జోడీలకే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినట్లు కనిపిస్తోంది. గౌతమ్ గంభీర్ - రాబిన్ ఉతప్ప మధ్య ఉన్న అవగాహన వల్లే కేకేఆర్ రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిందని ఈ సౌతాఫ్రికా బ్యాటర్ విశ్లేషించాడు.

# కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు వరుస షాకులు

## ఫాస్ట్ బౌలర్ ఆకాష్‌దీప్ జట్టుకు దూరం

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి ముందే కోల్‌కతా నైట్ రైడర్స్ (జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే స్టార్ బౌలర్ హర్షిత్ రాణా గాయం కారణంగా టోర్నీకి దూరం కాగా, ఇప్పుడు మరో కీలక ఫాస్ట్ బౌలర్ ఆకాష్‌దీప్ కూడా జట్టుకు అందుబాటులో ఉండటం లేదని ఇండియా టూడే కథనం పేర్కొంది. వరుసగా ఇద్దరు ప్రధాన పేసర్లు దూరం కావడంతో కేకేఆర్ యాజమాన్యం తీవ్ర ఆందోళనలో పడింది. టోర్నీ మొదలవ్వడానికి కొన్ని రోజుల సమయం మాత్రమే ఉండటంతో జట్టు బౌలింగ్ విభాగం బలహీనపడే అవకాశం ఉంది. ప్రత్యామ్నాయ ఆటగాళ్ల కోసం ఫ్రాంచైజీ వేట మొదలుపెట్టింది. గతేడాది అద్భుత ప్రదర్శన చేసిన ఈ పేసర్లు లేకపోవడం జట్టు వ్యూహాలపై ప్రభావం చూపుతుంది. దేశవాళీ క్రికెట్‌లో రాణిస్తున్న ప్రతిభావంతులైన యువ బౌలర్లను లేదా అమ్ముడుపోని విదేశీ ఆటగాళ్లను తీసుకోవాలని టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తోంది. ఈ పరిస్థితుల్లో కొత్త ఆటగాడు జట్టులో ఎంత త్వరగా ఇమిడిపోతాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రెండో పేసర్ కూడా దూరం కావడంతో కేకేఆర్ బౌలింగ్ లైనప్ ఒక్కసారిగా తలకిందులైంది. ప్రాక్టీస్ సెషన్ల సమయంలో ఈ బౌలర్ గాయపడినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ పరీక్షల్లో విఫలం కావడంతో వైద్య బృందం అతనికి విశ్రాంతి అవసరమని సూచించింది. కేకేఆర్ జట్టుకు గతంలో బౌలింగ్ ప్రధాన బలంగా ఉండేది. ఇప్పుడు ఆ విభాగంలోనే ఖాళీలు ఏర్పడటం అభిమానులను కలవరపెడుతోంది. మెగా వేలంలో కొనుగోలు చేసిన ప్రధాన అస్త్రాలు ఇలా చేజారిపోవడం వల్ల కెప్టెన్ కూడా కొత్త ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి వస్తోంది. నెట్ బౌలర్ల నుండి ఎవరినైనా ప్రధాన జట్టులోకి తీసుకునే అవకాశం ఉందేమో అని కూడా పరిశీలిస్తున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, బీసీసీఐ నిబంధనల మేరకు కేకేఆర్ ఫ్రాంచైజీ త్వరలోనే అధికారికంగా రీప్లేస్‌మెంట్ (ప్రత్యామ్నాయ ఆటగాడి) పేరును ప్రకటించనుంది. దేశవాళీ టోర్నీల్లో వేగంగా బౌలింగ్ చేసే కుర్రాళ్లపై సెలెక్టర్లు కన్నేశారు. ఐపీఎల్ వంటి పెద్ద వేదికపై ఒత్తిడిని తట్టుకోగల ఆటగాడి కోసం వెతుకుతున్నారు. ఒకవేళ సరైన బౌలర్ దొరకకపోతే జట్టులోని స్పిన్నర్లపై ఎక్కువ భారం పడే అవకాశం ఉంది. రాబోయే మ్యాచ్‌లకు ముందే కొత్త బౌలర్ జట్టుతో చేరి శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. ఇతర జట్లు కూడా తమ బౌలింగ్ విభాగాలను బలోపేతం చేసుకుంటున్న తరుణంలో, కేకేఆర్ తీసుకునే నిర్ణయం వారి ప్లేఆఫ్ అవకాశాలను నిర్ణయిస్తుంది.



# నా ఆస్కార్ కల.. త్రివిక్రమ్‌తోనే సాధ్యం: థమన్

టాలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో, సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. భవిష్యత్తులో తాను కచ్చితంగా ఆస్కార్ అవార్డు సాధిస్తానని, అది కూడా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలోనే సాధ్యమవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన థమన్... ఏఆర్ రెహమాన్ 'స్లమ్‌డాగ్ మిలియనీర్'తో ఆస్కార్ గెలిచి దారి చూపారని, ఆ తర్వాత రాజమౌళి, కీరవాణి 'ఆర్ఆర్ఆర్'తో దాన్ని మన ముందుకు తీసుకొచ్చారని అన్నారు. వారి స్ఫూర్తితోనే తాను కూడా ఆస్కార్ వేదికపై నిలబడాలని కల కంటున్నట్లు తెలిపారు. త్రివిక్రమ్ ఆలోచనా విధానానికి, ఆయన కథలకు ఆస్కార్ స్థాయి ఉందని ప్రశంసించారు.ముఖ్యంగా త్రివిక్రమ్ వద్ద వందేళ్లపాటు గుర్తుండిపోయేలా ఓ అద్భుతమైన 'రామాయణం' స్క్రిప్ట్ సిద్ధంగా ఉందని, ఆ సినిమాతో తమ ఆస్కార్ కల నెరవేరుతుందనే నమ్మకాన్ని థమన్ వ్యక్తం చేశారు. అయితే, ఆయన వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి భిన్న స్పందనలు వస్తున్నాయి. ఆయన ఆత్మవిశ్వాసాన్ని కొందరు మెచ్చుకుంటుంటే, మరికొందరు మాత్రం అతిశయోక్తి అంటూ సెటైర్లు వేస్తున్నారు. దీంతో ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. త్రివిక్రమ్‌ను తన గురువుగా భావించే థమన్, ఆయనతో కలిసి తన కలను నిజం చేసుకుంటారో లేదో కాలమే నిర్ణయించాలి.






# 'శంబాల' టీమ్‌తో సందీప్ కిషన్ కొత్త చిత్రం...

## పాన్ ఇండియా స్థాయిలో మూవీ

యంగ్ హీరో సందీప్ కిషన్ తన తదుపరి చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. తన కెరీర్‌లో 33వ సినిమాగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌కు (చూఖ33) 'శంబాల' ఫేమ్ యుగంధర్ ముని దర్శకత్వం వహించనున్నారు. సూపర్‌హిట్ చిత్రం 'శంబాల'ను నిర్మించిన షైనింగ్ పిక్చర్స్ సంస్థ ఈ మైథలాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ చిత్రాన్ని నిర్మించనుంది. ఈ విషయాన్ని సందీప్ కిషన్ శనివారం తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు."సింహాలు, తోడేళ్లు, రాజులు, కత్తులతో మన పురాణాల్లోకి ఒక సాహసోపేత ప్రయాణం" అంటూ సందీప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై ఆసక్తిని రేపుతోంది. ఒకవైపు గర్జిస్తున్న సింహం, మరోవైపు తోడేలు, వాటి మధ్యలో నేలపై పాతిన కత్తితో ఈ పోస్టర్‌ను డిజైన్ చేశారు. "కొన్ని యుద్ధాలు ఎప్పటికీ ముగియవు. కొందరు రాజులు ఎప్పటికీ చనిపోరు" అనే ట్యాగ్‌లైన్ సినిమా కథాంశంపై అంచనాలను పెంచుతోంది. ఈ చిత్రాన్ని తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల చేయనున్నారు.ఇదిలా ఉండగా, సందీప్ కిషన్ ప్రస్తుతం పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. వాటిలో 'సిగ్మా' ఒకటి. ప్రముఖ తమిళ నటుడు విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతుండటంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. యాక్షన్-అడ్వెంచర్ కామెడీగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో సందీప్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. నిధి వేట నేపథ్యంలో సాగే ఈ కథలో కేథరిన్ ట్రెసా ఓ ప్రత్యేక గీతంలో కనిపించనుంది.




# మళ్లీ మేకప్ వేసుకోవడానికి రెడీ

మెగా ఫ్యామిలీ నుంచి హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చి, ఆ తర్వాత నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నిహారిక కొణిదెల ఇప్పుడు ఫుల్ జోష్‌లో ఉన్నారు. 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్‌పై ఆమె నిర్మించిన 'కమిటీ కుర్రాళ్ళు' భారీ విజయం సాధించడంతో, ఇప్పుడు తన తదుపరి చిత్రం 'రాకాస'తో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు.సంగీత్ శోభన్ హీరోగా నటించిన ఈ చిత్రంపై నిహారిక ధీమాగా ఉన్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలో సందడి చేయనుంది. ఇది ఒక 'హర్రర్ కామెడీ ప్లస్ ఫాంటసీ' జానర్‌లో తెరకెక్కిన సినిమా. కుటుంబ సభ్యులందరూ కలిసి చూసేలా క్లీన్ ఎంటర్‌టైనర్‌గా దీనిని రూపొందించామని నిహారిక తెలిపారు. ఇప్పటికే సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వంటి హిట్ వెబ్ సిరీస్ నిహారిక నిర్మించారు. ఇప్పుడు అదే కాంబోలో సినిమాతో వస్తుండటం విశేషం.ప్రస్తుతం నటనకు దూరంగా ఉన్న నిహారిక, మళ్ళీ మేకప్ వేసుకోవాలని నిర్ణయించుకున్నారు. తాజాగా ప్రమోషన్లలో ఆమె మాట్లాడుతూ తన సెకండ్ ఇన్నింగ్స్ గురించి క్లారిటీ ఇచ్చారు. గత కొంతకాలంగా అనేక కథలు వింటున్నానని, అందులో కొన్ని స్క్రిప్ట్స్ తనకు బాగా నచ్చాయని చెప్పారు. అన్నీ కుదిరితే 2027లో మళ్ళీ హీరోయిన్‌గా వెండితెరపై కనిపించే అవకాశం ఉందని ఈ మెగా ముద్దుగుమ్మ వెల్లడించారు.




కోలీవుడ్ హీరో విజయ్ ఆంటోని నటిస్తున్న తాజా చిత్రం 'వంద దేవుళ్లు'. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ప్రముఖ నటుడు మంచు విష్ణు తన సోషల్ మీడియా ఖాతా ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ ఫస్ట్ లుక్‌ను పంచుకుంటూ మంచు విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నిజమైన భావోద్వేగాలు, కుటుంబం చుట్టూ సాగే ప్రయాణం ఇది. వారు జీవించిన జీవితమే ఈ కథ. 'వంద దేవుళ్లు' ఫస్ట్ లుక్ విడుదల చేయడం సంతోషంగా ఉంది. ఈ లుక్ చాలా ఇంటెన్స్‌గా, హృద్యంగా ఉంది" అని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రాన్ని 'ఫ్యామిలీ బయోపిక్' అని అభివర్ణించారు.

ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ ఆంటోని, దర్శకుడు శశి, నటి శ్వాసికతో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆయన తన శుభాకాంక్షలు తెలియజేశారు.


ప్రస్తుతం ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాలో సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. విభిన్నమైన కథాంశాలతో అలరించే విజయ్ ఆంటోని, ఈసారి కూడా ఒక ఆసక్తికరమైన చిత్రంతో రాబోతున్నారని ఈ లుక్ స్పష్టం చేస్తోంది.

## 'వంద దేవుళ్లు' చిత్రం ఫస్ట్ లుక్ విడుదల చేసిన మంచు విష్ణు

# గ్లామర్‌కు న్యూ డెఫినిషన్ ఇచ్చిన కాజల్

భారతీయ సినీ రంగంలో తన అందం, అభినయం, స్థిరమైన కెరీర్‌తో ప్రత్యేక గుర్తింపు పొందిన నటి కాజల్ అగర్వాల్. పెళ్లి, మాతృత్వం తర్వాత కూడా తన ఫిట్‌నెస్ మరియు గ్లామర్‌ను నిలబెట్టుకుంటూ కాజల్ తన అందం పరంగా చూపిస్తున్న మార్పు అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఆల్రెడీ 40ల్లోకి అడుగుపెట్టిన కాజల్, నాలుగేళ్ల కుమారుడికి తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కూడా తన ఆరోగ్యంపై క్రమశిక్షణతో శ్రద్ధ పెట్టారు. ఫిట్‌నెస్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టి బరువు తగ్గి మరింత స్లిమ్‌గా, కాన్ఫిడెంట్‌గా కనిపిస్తున్నారు. ఆమె ప్రతి కొత్త పబ్లిక్ అపియరెన్స్ ఈ కృషికి నిదర్శనంగా నిలుస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ తనకు సంబంధించిన అప్డేట్స్ ను ఎప్పటికప్పుడు ఫాలోవర్లతో పంచుకునే కాజల్ అగర్వాల్ తాజాగా కొన్ని ఫోటోలను తన ఇన్‌స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఈ ఫోటోల్లో కాజల్ సాఫ్ట్ న్యూడ్ టోన్ డ్రెస్‌లో ఎంతో ఎలిగెంట్‌గా కనిపించారు. ఆమె లుక్ కు తాను ధరించిన స్లీవ్‌లెస్, హై-నెక్ డిజైన్ మరింత క్లాసీ టచ్ ను ఇచ్చింది. మినిమల్ మేకప్, నీట్ హెయిర్ స్టైల్, సబ్టిల్ ఎక్స్‌ప్రెషన్స్‌తో సింపుల్‌గా కనిపించినప్పటికీ, ఆమె లుక్ మాత్రం చాలా స్టైలిష్‌గా నిలిచింది. ఆమె టోన్డ్ ఫిజిక్ ఈ అవుట్‌ఫిట్‌లో మరింత హైలైట్ అయింది. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే, లక్ష్మీ కళ్యాణం ద్వారా టాలీవుడ్‌కు పరిచయమైన కాజల్, చందమామ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లోని అగ్రహీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. కొన్నేళ్ల పాటు ఇండస్ట్రీలో అగ్రస్థానంలో కొనసాగిన ఆమె, పెళ్లి మరియు ప్రెగ్నెన్సీ కారణంగా కొంతకాలం కెరీర్ బ్రేక్ తీసుకున్నారు. తరువాత మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన కాజల్, పాత్రల ఎంపికలో కొత్తదనాన్ని చూపిస్తున్నారు.







# ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు తేజ సజ్జా హోస్ట్

యంగ్ హీరో తేజ సజ్జా ఇప్పుడు తన కెరీర్‌లో కొత్త దిశగా అడుగు వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన రియాలిటీ ఫార్మాట్ 'ది ట్రైటర్స్' తెలుగు వర్షన్‌కు ఆయన హోస్ట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని ప్రైమ్ వీడియో ఇండియా ముంబయ్‌లో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో అధికారికంగా ప్రకటించింది. ఇటీవల వరుస సినిమాలతో సక్సెస్ సాధిస్తూ ప్రేక్షకుల్లో అద్భుతమైన క్రేజ్ తెచ్చుకున్న తేజ సజ్జ, ఇప్పుడు సినిమాలతో పాటు కొత్త ఫార్మాట్స్ వైపు కూడా దృష్టి పెడుతున్నారు. ది ట్రైటర్స్ తెలుగు ద్వారా ఆయన ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వబోతున్నారు. ఈ రియాలిటీ షో ప్రపంచవ్యాప్తంగా తన ప్రత్యేక కాన్సెప్ట్‌తో పెద్ద హిట్ అయ్యింది. అదే థ్రిల్, టెన్షన్ తెలుగు వర్షన్‌లో కూడా ఉండబోతోంది. ఈ షోలో తేజ సజ్జ ఒక కొత్త అవతార్ లో కనిపించబోతున్నారు. హోస్ట్‌గా ఆయన స్టైల్, ఎనర్జీ ఈ షోకు మరింత ప్రత్యేకత తీసుకురానుంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613